

Email : telanganaveenaoffcial@gmail.com
Title Code : 12280
# తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
సంపుటి :1 సంచిక: 112 హైదరాబాద్ గురువారం 4 -01 - 2024 పేజీలు: 8 రూ.4/-




## సీతారామ ప్రాజెక్టుతో
# రైతులకు ఎంతో మేలు

- నిర్మాణ పనులు వేగవంతం చేయాలి
- రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల





**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం:** సీతారామ ప్రాజెక్టు నిర్మాణంలో టన్నెల్ పనుల్లో వేగం పెంచాలని రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. బుధవారం దమ్మపేట మండలం గండుగులపల్లి వద్ద పంపౌస్ 4 నిర్మాణ పనులను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 13,500 కోట్లతో చేపట్టిన సీతారామ ఎత్తిపోతల పథకం పనులకు 7 వేల కోట్లు ఖర్చు జరిగినట్లు చెప్పారు. ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా చేపట్టిన 3 పంపౌస్ నిర్మాణ పనులు పూర్తి కాగా ఈ సీజన్ లో 4వ పంపౌస్ నిర్మాణ పనులు కూడా పూర్తి చేయనున్నట్లు చెప్పారు. ప్రాజెక్టు నిర్మాణ పనుల్లో భాగంగా చేపట్టిన టన్నెల్స్ నిర్మాణ పనులు నెమ్మదిగా జరుగుతున్నాయని వేగం పెంచేందుకు కావాల్సిన సాంకేతికతను వినియోగించి పనుల్లో వేగం పెంచాలని ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. యాతాల కుంట టన్నెల్ నిర్మాణం పూర్తి చేయడం వద్ద సత్తుపల్లి ట్రంకు కెనాల్కు, లంకాసాగర్ ప్రాజెక్టుకు నీరు అందించడానికి అవకాశం ఉంటుందని చెప్పారు. ప్రాజెక్టు నిర్మాణానికి ఉన్న భూ సేకరణ అటవీ భూముల సేకరణ టన్నెల్ నిర్మాణ పనులతో పాటు జెన్కో పవర్ హౌజ్ టెండరు ప్రక్రియ పూర్తి చేయాలని చెప్పారు. ఈ సంవత్సరం వర్షాకాలం వరకు వైరా నుండి క్రింది భాగం వరకు గోదావరి జలాలను అందించేందుకు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. దీనివల్ల నాగార్జునసాగర్ నుండి నీళు విడుదల కాని పక్షంలో పంటలకు ఎలాంటి ఇబ్బంది ఉండదని చెప్పారు. అందుకనే ప్రాజెక్టు నిర్మాణంలో ప్రాధాన్యత పనులను వెంటనే పూర్తి చేయాలని చెప్పారు. వైరా రిజర్వాయర్కు లింకు కెనాల్ పనులు పూర్తి చేయాలని లింకు పూర్తి చేయడం వల్ల ఈ సంవత్సరంలోనే వైరా రిజర్వాయర్ కు గోదావరి నీళ్లు అందించడానికి అవకాశం ఏర్పడుతుందని చెప్పారు. ప్రాజెక్టుకు ఇంకో టన్నెల్ నిర్మించాల్సి ఉన్నందున ఉన్నతాధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటామని చెప్పారు. టన్నెల్ పూర్తి అయితేనే పాలేరు రిజర్వాయర్ కు నీళ్లు వస్తాయని చెప్పారు. సీతమ్మ సాగర్ పవరహౌజ్కు కావాల్సిన అనుమతులు, 3వ టన్నెల్ నిర్మాణానికి అనుమతితో పాటు అక్కడ ఉన్న అటవీ భూములకు అనుమతులు క్లియరెన్సు కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. ప్రధానంగా అతి కొద్ది ఖర్చుతో వైరా రిజర్వాయర్కు నీళ్ల అందించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా ఇతర సమస్యలన్ని క్లియర్ చేస్తుందని చెప్పారు. ఈ సంవత్సరం 1.50 లక్షల ఎకరాలకు, రానున్న సంవత్సరం 1.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని చెప్పారు. వర్షాకాలంలో పనులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా అప్పటి వరకు ఎంతమేరకు పనులు జరగాలో అంతవరకు పూర్తి చేయాలని చెప్పారు. దానివల్ల వర్షాలు వచ్చినా పనులకు ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతరాయంగా నిర్వహించడానికి అవకాశం ఏర్పడుతుందని చెప్పారు. సీతమ్మ సాగర్ ప్రాజెక్టు సమీప గ్రామాలు ముంపుకు గురికాకుండా ఇరువైపులా రక్షణ గోడలు నిర్మిస్తున్నట్లు చెప్పారు. రక్షణ గోడలు నిర్మాణం వల్ల గోదావరి 63 అడుగుల వరకు వచ్చిన ఎలాంటి ముంపు సమస్య ఉండదని చెప్పారు. 6.74 లక్షల ఎకరాలకు సాగునీరందించేందుకు చేపట్టిన సీతారామ ఎత్తిపోతల పథకం వల్ల అన్ని మీడియం ప్రాజెక్టులకు నీరు అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం కలెక్టర్లు డాక్టర్ ప్రియాంక అల, విపి గౌతం, సిఈ శ్రీనివాసరెడ్డి, ఎస్ఈలు వెంకటేశ్వరరెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఈఈలు అర్జున్, సురేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ ముఖ్యమంత్రిగా లేరని ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నరు



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** కెసిఆర్ ముఖ్యమంత్రిగా లేరనే విషయాన్ని ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారని జిల్లాల నేతలు చెబుతున్నారని కెటిఆర్ అన్నారు. సరిగ్గా నెల రోజుల కిందట డిసెంబర్ 3న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన ఫలితాలు వెలువడిన విషయం తెలిసిందే అని, నెల రోజుల్లోనే తమ శ్రేయోభిలాషులు, తమ పార్టీ నాయకులు, కార్యకర్తలు తాము నియోజక వర్గాలకు, జిల్లాలకు వెళ్లినప్పుడు కానీ, తెలంగాణ భవన్‌లోని వివిధ సంద ర్భాల్లో కలిసిన సమయంలో చాలా విషయాలు చెబుతూ వచ్చారని అన్నారు.పార్లమెంట్ నియో జకవర్గాల సమీక్ష సమావేశాలు ఆదిలాబాద్ నుంచి ప్రారంభించామని, సుదీర్ఘంగా జరిగిన సమావేశంలో తమ నాయకులు, కార్యకర్తలు తమ అభిప్రాయాలను నిక్కచ్చిగా, కుండబద్దలు కొట్టినట్లుగా, నిర్మొహ మాటంగా మా అందరి దృష్టికి తీసుకువచ్చారని చెప్పారు. బిఆర్ఎస్ ఓడిపోతది అనుకోలేదు.. కెసిఆర్ సిఎంగా దిగిపోతరనే మాట అస్సలు అనుకోలేదని గ్రామాల్లో అనుకుంటు న్నరని చెప్పారని పేర్కొన్నారు. ఒకవేళ ఓడిపోతే తమ ఎంఎల్ఎ ఓడిపోతడేమో కానీ కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉండడు అని తాము కలలో కూడా అనుకోలేదు అని అంటున్నట్ల తమ కార్యకర్తలు చెబుతున్నారని, అయ్యయ్యో గిట్లెట్ల జరిగిందనే భావన ప్రజల్లో ఉన్నదని తెలిపారు. ప్రతి గ్రామంలో జరుగుతున్న చర్చని తమ పార్టీ నేతలు, కార్యకర్తలు తమ దృష్టికి తీసుకువచ్చారని అన్నారు.

# నగరంలోని ప్రధాన ప్రాంతాలను కలుపుతూ వెళ్లేలా మెట్రో రైలు నిర్మాణం....





**తెలంగాణ వీణ/హైదరాబాద్:** నగరంలోని ప్రధాన ప్రాంతాలను కలుపుతూ వెళ్లేలా మెట్రోరైలు నిర్మాణం జరుగాలని, దీనికి ప్రతిపాదనలు తయారు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ మెట్రోరైలు రెండోదశ, మూడవ దశ విస్తరణ, నిర్మాణంపై ముఖ్యమంత్రి ఈరోజు సమీక్ష జరిపారు. సమీక్షలో భాగంగా మెట్రోరైలు ఎండీ శ్రీ ఎన్వీఎస్ రెడ్డి రెండో దశ ప్రతిపాదనలపై సమగ్రంగా ప్రజెంటేషన్ ఇచ్చారు. అత్యధిక మంది ప్రయాణీకులకు ఉపయోగపడే విధంగా మెట్రోరైలు ప్రాజెక్టును తీర్చిదిద్దాలని సూచించారు. దీని కోసం హెచ్ఎండీఏ కమిషనర్ తో సమన్వయం చేసుకుంటూ కొత్త ప్రతిపాదనలు తయారుచేయాలని మెట్రోరైలు ఎండీ ని ఆదేశించారు.దారుల్ షిఫా జంక్షన్ నుండి షాలిబండ వరకు గల మెట్రోరైల్ స్ట్రెచ్ మార్గాన్ని రోడ్డును వెడల్పు చేయాలన్న హెచ్ఎంఆర్ఎల్ చేసిన ప్రతిపాదనలపై పాతబస్తీ ప్రజా ప్రతినిధులతో సంప్రదించి దారుల్ పిషా జంక్షన్ నుండి ఫలక్ నుమా జంక్షన్ వరకు రహదారిని 100 ఫీట్ల వరకు విస్తరించే సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని అధికారులకు సీఎం సూచించారు. దీనివల్ల పాతనగరం ఇతర ప్రాంతాలతో సమానంగా అత్యంత వేగంగా అభివృద్ధి చెందే అవకాశముందని అన్నారు.మెట్రోరైలు నిర్మాణ ప్రణాళికలో భాగంగా పాతనగరంలో వారసత్వ, మతపరమైన నిర్మాణాలు 103 ఉన్నాయని తేలిందని వీటికి నష్టం జరుగకుండా చూడాలని ఆకాంక్షించారు. ఈ ప్రక్రియలో అవసరమైతే తానే స్వయంగా కలుగజేసుకుంటానని, ఓల్డ్ సిటీ ప్రజా ప్రతినిధుల సహకారం తీసుకుంటామని అన్నారు.

# తెలంగాణలో 26 మంది ఐఏఎస్‌ల బదిలీలు..

**తెలంగాణ వీణ/హైదరాబాద్:** తెలంగాణలో పరిపాలన సౌలభ్యం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి ప్రక్షాళనకు దిగినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే రాష్ట్రంలో ఐఏఎస్ అధికారుల బదిలీలు కొనసాగతున్నాయి. ఇప్పటికే పలువురు ఐఏఎస్, ఐపీఎస్ లను రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసిన విషయం తెలిసిందే.బుధవారం తెలంగాణలో మరో 26 మంది ఐఏఎస్‌లను ప్రభుత్వం బదిలీ చేసింది.ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ మెంబర్ కార్యదర్శిగా స్మితా సబర్వాల్ ను నియమించగా%ౌా% ఇరిగేషన్ కార్యదర్శిగా రాహుల్ బొజ్జాను, సీఎంవో సంయుక్త కార్యదర్శిగా సంగీతా సర్వే సత్యనారాయణను, నల్గొండ జిల్లా కలెక్టర్ గా హరిచంద్రను ప్రభుత్వం నియమించింది.




## ప్రతి జిల్లాలో ఎకరం స్థలం..
## టీ- కాంగ్రెస్ కీలక నిర్ణయం



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో పీసీసీ విస్తృత స్థాయి సమావేశం జరుగుతోంది. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహా రాల ఇన్‌చార్జిగా దీపాదాస్ మున్షీ నియమితులైన తర్వాత ఫస్ట్ టైమ్ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం జరుగుతున్నది. టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరుగుతోన్న ఈ మీటింగ్‌లో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు సమాచారం. ప్రతి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి ఎకరం స్థలం కేటాయించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ప్రభుత్వ నామినేటెడ్ పోస్టుల కేటాయింపును లోక్ సభ ఎన్నికల తర్వాత చేపట్టాలని నిర్ణయించినట్లు టాక్. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుకు త్వరలో గ్రామ కమిటీల నియామయం, స్టేట్ ఎస్సీ కమిషన్‌ను రద్దు చేసి.. దాని స్థానంలో కొత్త కమిషన్, జోనల్ వ్యవస్థను సమీక్షించేందుకు కమిటీ వేయాలని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

# ఇచ్చిన హామీ నెరవేరుస్తూ.. వృద్ధాప్య పెన్షన్‌ను దేశంలోనే అత్యధికంగా రూ. 3 వేలకు పెంచి ఇస్తున్నాం: సీఎం జగన్

**- ప్రతి నెలా రూ. 2 వేల కోట్ల ఖర్చుతో 66.34 లక్షల మందికి గడప వద్దకే పెన్షన్లు - గతంలో పింఛన్ రావాలంటే జన్మభూమి కమిటీలకు లంచాలు ఇచ్చుకునే పరిస్థితి.. నేడు లంచాలు, వివక్ష లేకుండా పెన్షన్**

**- చంద్రబాబు అవినీతిలో దత్తపుత్రుడు భాగస్వామి కాబట్టే అయన్ను ప్రశ్నించరు**

**- రాబోయే రోజుల్లో ఇంకా కుట్రలు, పొత్తులు ఎక్కువగా పెట్టుకుంటారు - కుటుంబాలను చీల్చి రాజకీయాలు చేస్తారు - వీటిపై మీరందరూ అప్రమత్తంగా ఉండాలి: కాకినాడ బహిరంగ సభలో సీఎం జగన్**










**తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో :** ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ రూ.3 వేలకు పెంచాం. నూతన సంవత్సరం అంటే తేదీ మారడం కాదు పేదలు, వృద్ధుల జీవితాలు మారాలి. పేదల జీవితాల్లో ఆనందం వెల్లివిరియాలి. తమను తాము పోషించుకోలేని పరిస్థితి రాష్ట్రంలో ఎక్కడా ఉండరాదని దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వని విధంగా 66.34 లక్షల మందికి మంచి జరిగేలా పెన్షన్ అందిస్తున్నాం. పెన్షన్‌ల కోసం దాదాపుగా నెలకు రూ. 2 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. పండుగైనా, సెలవైనా ఒకటో తేదీనే పెన్షన్ అందిస్తున్నాం. నా సైన్యం వాలంటీర్లు. వారి ద్వారానే సమయానికి పెన్షన్ పంపిణీ చేయగలుగుతున్నాం. అర్హత ఉంటే చాలు మీ కష్టం నా కష్టంగా భావించి ఈ రోజు ప్రతి ఒక్కరికి తోడుగా అండగా నిలబడే కార్యక్రమం ఈ రోజు మీ బిడ్డ పాలనలోనే జరుగుతుందని చెప్పడానికి గర్వపడుతున్నాను" అని సీఎం జగన్ రూ. 3 వేల పెన్షన్ పెంపుపై కాకినాడలో నిర్వహించిన బహిరంగ సభలో పేర్కొన్నారు. కాకినాడలో ఏర్పాటు చేసిన పింఛన్ల పెంపు సీఎం జగన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ కొత్త సంవత్సరం అంటే కేవలం క్యాలెండర్‌లో ఒక మార్పు మాత్రమే కాదని.. జీవితాల్లో మార్పు రావాలని సీఎం జగన్ అన్నారు. వారి ఆనందం కూడా మెరుగైన పరిస్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. పెద్ద వయసు ఉన్నవారు, విధి రాత వల్ల తమకు తాము పోషించుకోలేని పరిస్థితిలో అక్షరాల 64 లక్షల 34 వేల మంది ఉన్నారని నేడు ఆ అభ్యాగులకు, వితంతువులకు మంచి చేస్తూ సామాజిక పెంఛన్‌ను అక్షరాల రూ.3 వేలకు పెంచామని సీఎం తెలిపారు.ఏ రాష్ట్రం ఇవ్వని విధంగా 66.34 లక్షల మందికి పెన్షన్‌నేడు మీ బిడ్డ ప్రభుత్వంలో 64.34 లక్షల మందికి పింఛన్ల కోసం చేస్తున్న ఖర్చు నెల నెల అక్షరాలు దాదాపుగా రూ.2 వేల కోట్లు అని సీఎం జగన్ అన్నారు. ప్రతి నెలా 1వ తారీఖున పండుగైనా, సెలవు, ఆదివారం అయినా సరే మీ జగనన్న సైన్యం, నా వాలంటీర్లు మాత్రం అవ్వాతాతల ముఖంలో చిరునవ్వులు చూసే రోజని అన్నారు. గ్రామాల్లో గ్రామ సచివాలయ వ్యవస్థ వచ్చిందని, కులం, మతం, ప్రాంతం,వర్గం చూడటం లేదని, చివరికి ఏ పార్టీ అని చెప్పి ఎవరూ అడగడం లేదని, అర్హత ఉంటే చాలు మీ కష్టం నా కష్టంగా భావించి ఈ రోజు ప్రతి ఒక్కరికి తోడుగా అండగా నిలబడే కార్యక్రమం ఈ రోజు మీ బిడ్డ పాలనలోనే జరుగుతుందని సీఎం పేర్కొన్నారు. ఇంత మంచి కార్యక్రమం జరుగుతున్న పరిస్థితిలో ఒక్కసారి గతానికి అంటే ఐదేళ్ల క్రితం పరిస్థితి గమనించాలని, అప్పట్లో చంద్రబాబు పరిపాలనలో ఎన్నికలకు రెండు నెలల ముందు కూడా పింఛన్ కేవలం రూ.1000 మాత్రమే ఇచ్చాడని ప్రజలు ఆలోచన చేయాలని కోరారు. ఆనాడు కూడా ఆ ఎన్నికలకు రెండు నెలల ముందు పింఛన్ రూ.2 వేలు చేశాడని,ఎన్నికలు రాకపోయి ఉంటే..మీ బిడ్డ జగన్ రూ.2 వేలు ఇస్తానని చెప్పకపోయి ఉంటే ఆ పింఛన్ పెంచేవాడా?అని సీఎం ప్రశ్నించారు. గత ఐదేళ్లలో టీడీపీ రూ. 58 వేలు ఇస్తే.. మన ప్రభుత్వంలో రూ. 1.47 లక్షలు ఇచ్చాం.. సీఎం జగన్ గత ఐదేళ్ల చంద్రబాబు పాలనలో యావరేజ్ కింద పింఛన్ కేవలం రూ.58 వేలు ఇస్తే..మీ బిడ్డ పాలనలో అవ్వాతాతల చేతుల్లో ఈ నాలుగున్నరేళ్ల పాలనలో అక్షరాల రూ.1.47 లక్షలు ఇచ్చామని తెలిపారు. వికలాంగులను లెక్కల్లో వేసుకుంటే వారికి రూ.1.82 లక్షలు ఇచ్చామని, గతానికి ఇప్పటికి మధ్య తేడా గమనించాలని సీఎం కోరారు.గతంలో పెన్షన్ కోసం జన్మభూమి కమిటీలకు లంచాలు ఇచ్చుకునే పరిస్థితి గతంలో పెంఛన్ కావాలంటే పడిగాపులు పడాలని, పింఛన్ కావాలంటే జన్మభూమి కమిటీలకు లంచాలు ఇవ్వాల్సిన పరిస్థితి ఉండేదాని, పింఛన్ తీసుకోవాలంటే లైన్లలో నిలబడాలని గురక్తు చేశారు. ఒకవైపు లంచాలు, మరోవైపు వివక్ష, మరో వైపు చెంతాడంత క్యూలైన్లు, ఈ రోజు ఎవరికి పింఛన్ కావాలన్నా అర్హత ఉంటే చాలు మంజూరు చేస్తున్నామని సీఎం స్పష్టం చేశారు.ఐదేళ్లు గతంలో సీఎంగా ఉన్న ఒకాయనకు ఒక దత్తపుత్రుడు ఉన్నాడని, ఆ ఇద్దరు కలిసి 2014లో ఎన్నికల ప్రణాళికలో వాళ్లు చెప్పిన మాట ప్రతి పేదవాడికి మూడు సెంట్ల స్థలం, అందులో ఇళ్లు కట్టిస్తామని వాగ్ధానం చేశారని, చివరకు ఒక్క సెంట్ కూడా ఇవ్వలేదని సీఎం గుర్తు చేశారు. అడ్డగోలుగా దత్తతండ్రి మోసం చేస్తే..ఈ దత్తపుత్రుడు కనీసం ప్రశ్నించలేదని కానీసం కేంద్రానికి ఒక లేఖ కూడా రాయలేదని సీఎం దుయ్యబట్టారుకానీ, నేడు. మీ బిడ్డ అక్కచెల్లెమ్మలకు వారి కుటుంబాలకు మంచి చేయాలని మీ బిడ్డ పరుగెత్తుంటే. . అక్షరాల 31 లక్షల మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చి మీ ముఖాల్లో సంతోషం చూస్తుంటే.. ఇదే దత్తపుత్రుడు ఇవాళ కేంద్రానికి లేఖలు రాస్తున్నాడని ఎద్దేవా చేశారు. పేదలకు కట్టే ఇళ్లలో అవినీతి జరిగిందని కేంద్రానికి లేఖలు రాసి ఇంటి నిర్మాణాలు ఆపాలని చూసిన దిక్కుమాలిన వ్యక్తి ఈ అన్యాయస్థులేనని మండిపడ్డారు.చంద్రబాబు అవినీతిలో దత్తపుత్రుడు కూడా భాగస్వామే.. అందుకే ప్రశ్నించరు. చంద్రబాబు అవినీతిలో పవన్ కల్యాణ్ కూడా భాగస్వామి. చంద్రబాబు అవినీతిపై పచ్చ మీడియా ఏమీ రాయవు, చూపించవన్నారు. చంద్రబాబు అవినీతిని కేంద్ర దర్యాప్తు సంస్థలు నిర్ధారించి న్యాయస్థానం జైలుకు పంపిందని, జైల్లో ఉన్న అవినీతిపరుడు చంద్రబాబును దత్తపుత్రుడు పరామర్శిస్తాడని. అవినీతికి తావులేకుండా పాలన చేస్తున్న మన ప్రభుత్వంపై విమర్శలు చేస్తాడని, చంద్రబాబు అవినీతిలో భాగస్వామి కాబట్టే దత్తపుత్రుడు ప్రశ్నించడని విమర్శించారు. రాబోయే రోజుల్లో కుటుంబాన్ని చీల్చే రాజకీయ కుట్రలు చేస్తారు.. ప్రజలు జాగ్రత్తగా ఉండాలి.. సీఎం జగన్ రాబోయే రోజుల్లో కుట్రలకు తెరతీస్తారని, రాబోయే రోజుల్లో పొత్తులు ఎక్కువగా పెట్టుకుంటారని, కుటుంబాలను చీల్చి రాజకీయాలు చేస్తారని, మీరందరూ అప్రమత్తంగా ఉండాలని సీఎం జగన్ సూచించారు. "చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు అమ్మ ఒడి స్కీమే లేదు.ఈ ఒక్క స్కీమ్‌ద్వారా ఈ ఐదేళ్లలో మీ బిడ్డ 44.49 లక్షల మంది నా అక్కచెల్లెమ్మలకు మేలు చేస్తూ ..అక్షరాల మీ బిడ్డ బటన్ నొక్కడం నేరుగా రూ.26 వేల కోట్లు మీ ఖాతాల్లోకి జమ చేశాను. మారిందల్లా కేవలం ఒకే ఒక వ్యక్తి ముఖ్యమంత్రి మాత్రమే మారారు. నా అక్కచెల్లెమ్మలకు అమ్మ ఒడి డబ్బులు ఇచ్చాను. చంద్రబాబు సీఎంగా ఉండగా రైతు భరోసా అనే స్కీమే లేదు.ఆ ఐదేళ్లు రైతు భరోసా స్కీమే లేదు. ఇవాళ ప్రతి ఏడాది అక్షరాల రూ.53.57 లక్షల మంది రైతులకు మీ బిడ్డ బటన్ నొక్కడం నేరుగా నా రైతన్నల ఖాతాల్లో ప్రతి ఏటా రూ.13,500 జమ చేస్తున్నాం. ఈ స్కీమ్ ద్వారా ఈ ఐదేళ్లలో రూ.33,300 కోట్లు మీ బిడ్డ ఇచ్చాడు. మారిందల్లా కేవలం ఒకే ఒక వ్యక్తి. ముఖ్యమంత్రి మాత్రమే మారాడు. అదేరాష్ట్రం, అదే బడ్జెట్. ఆలోచన చేయండి. చంద్రబాబు సీఎంగా ఉండగా వైయస్ఆర్ ఆసరా అనే స్కీమే లేదు. ఈ ఒక్క పథకం ద్వారా అక్షరాల 78.94 లక్షల మంది పొదుపు సంఘాల అక్కచెల్లెమ్మలకు ఈ 55 నెలల్లో నేరుగా మీ బిడ్డ బటన్ నొక్కి రూ.19,178కోట్లు నా అక్కచెల్లెమ్మల ఖాతాల్లో జమ చేశాను. చంద్రబాబు సీఎంగా ఉండగా వైయస్ఆర్ చేయూత అనే స్కీమే లేదు. 45 నుంచి 60 ఏళ్ల మధ్య వయసు ఉన్న నా అక్కచెల్లెమ్మల బాగోగులు పట్టించుకున్న నాథుడే లేడు. వాళ్లు బాగుంటే వాళ్ల కుటుంబాలు బాగుంటాయని నమ్మిన మీ బిడ్డ నాఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ, నా మైనారిటీ అంటూ తోడుగా ఉంటూ ప్రతి ఏటా రూ. 18,500 డబ్బులు ఇస్తున్నాను. 26.48 లక్షల మంది అక్కచెల్లెమ్మలకు మంచి చేస్తూ ..నేరుగా బటన్ నొక్కి రూ.14,169 కోట్లు జమ చేశాను. వైయస్ఆర్ నేతన్న నేస్తం ద్వారా రూ.982 కోట్లు నా నిరుపేద నేతన్నలకు అండగా నిలబడ్డాను. వైయస్ఆర్ వాహన మిత్ర ద్వారా నా డ్రైవర్ అన్నదమ్ములకు రూ.1302 కోట్లు నేరుగా జమ చేశాను.ఈబీసీ నేస్తం ద్వారా రూ.1252 కోట్లు నా నిరుపేద అక్కచెల్లెమ్మల ఖాతాల్లో జమ చేశాను. ఆగ్రిగోల్డ్ బాధితులకు రూ.905 కోట్లు ఇచ్చాం. జగనన్న తోడు ద్వారా రూ.2,955 కోట్లు, జగనన్న చేదోడు ద్వారా రూ.1250 కోట్లు ఇచ్చాం. ఇలా చెప్పుకుంటూ పోతే లిస్ట్ చెంతాడంత ఉంటుంది. ఆలోచన చేయండి. ఎక్కడైనా కూడా లంచాలు, వివక్ష లేదు. ప్రతిదీ కూడా గ్రామ పంచాయతీలో లిస్టు పెడుతున్నాం. వాలంటీర్లు మీ ఇంటికి వచ్చి తోడుగా నిలబడుతున్నాడు. నేరుగా డబ్బులు పంపిస్తున్న ప్రభుత్వం మీ బిడ్డ పాలనలోనే జరుగుతుంది. ప్రతి విషయం కూడా ఆలోచన చేయాలి" అని సీఎం సూచించారు.

# రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో మరిన్ని కొత్త గనులు

**- కార్మిక సంక్షేమం విస్తరణ**

**- దేశంలో అగ్రగామి సంస్థగా సింగరేణిని నిలుపుదాం**

**- తన నియామకంపై రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు**

**- సింగరేణి సిఎండి ఎన్ బలరామ్**




**తెలంగాణ వీణ/మందమర్రి:** తెలంగాణ కొంగు బంగారమైన సింగరేణి సంస్థకు ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ గా నియమించిన రాష్ట్ర ప్రభుత్వానికి సింగరేణి సిఎండి ఎన్ బలరాం ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సింగరేణి సీఎండి గా ఆయన బుధవారం సింగరేణి భవన్ లో అధికారిక బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు సింగరేణి సంస్థను అన్ని రంగాల్లోనూ దేశంలో అగ్రగామి సంస్థగా నిలపడానికి కృషి చేస్తామని, కొత్త గనులను ప్రారంభించుకోవడంతోపాటు థర్మల్, సోలార్ విద్యుత్ ను మరింత విస్తరింపజేస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని థర్మల్ విద్యుత్ కేంద్రాలన్నింటికీ గరిష్ట విద్యుత్ వినియోగం ఉన్న సమయంలో సైతం ఏ మాత్రం బొగ్గు కొరత లేకుండా సరఫరా చేయడానికి సంసిద్ధమై ఉన్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక దిశా నిర్దేశం మేరకు కార్మిక సంక్షేమానికి పెద్ద పీట వేయనున్నామని, అదేవిధంగా రక్షణ పట్ల మరింత శ్రద్ధ వహిస్తూ, ఖర్చుకు వెనకాడకుండా చర్యలు తీసుకోనున్నామని తెలిపారు. సింగరేణి సంస్థ అభివృద్ధితో పాటు సమీప గ్రామాల అభివృద్ధిని సైతం ప్రాధాన్యత గల అంశంగా పరిగణిస్తూ, సామాజిక బాధ్యత కార్యక్రమాలను విస్తృతపరచనున్నట్లు తెలియజేశారు. సింగరేణి సంస్థలో ప్రస్తుతం ఉన్న ఖాళీలను వెంటనే గుర్తించి, వాటిని భర్తీ చేస్తామన్నారు. సింగరేణి ఈ ఆర్థిక సంవత్సరం నిర్దేశించుకున్న 700 లక్షల టన్నుల ఉత్పత్తిని సాధించాలంటే ఉత్పాదకతను పెంచుకోవాల్సిన అవసరం ఉందని, ఇందుకోసం అధికారులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు యాజమాన్యానికి సహకరించాలని కోరారు.

### సిఎండి బలరాంకు అభినందనల వెల్లువ

బుధవారం సింగరేణి భవన్‌లో సంస్థ సిఎండిగా బాధ్యతలు స్వీకరించిన ఎన్ బలరాం కు అభినందలు వెల్లువెత్తాయి. సింగరేణి మాజీ ఫైనాన్స్, పర్సనల్ డైరెక్టర్ పవిత్రన్ కుమార్, ఐఆర్ఎస్, ఉత్తరప్రదేశ్ రాష్ట్ర క్యాడర్ ఐఏఎస్ అధికారి శ్రీనివాస్, సెంట్రల్ కోల్ ఫీల్డ్స్ ఛైర్మన్, కోలిండియా టెక్నికల్ డైరెక్టర్ బి వీరారెడ్డి, సింగరేణి డైరెక్టర్లు ఆపరేషన్స్ ఎన్వికె శ్రీనివాస్, ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ జి వెంకటేశ్వరరెడ్డి, కోల్ మూమెంట్ జె అల్విన్, కో ఆర్డినేషన్ జీఎం ఎం.సురేశ్, సేఫ్టీ జీఎం గురవయ్య, సింగరేణి అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి ఎన్వి రాజశేఖరరావు, సింగరేణి అధికారులు, ఉద్యోగులు, అభినందలు తెలిపారు.

# కేసీఆర్ జన్మదినం సందర్భంగా వచ్చే నెలలో క్రికెట్ టోర్నమెంట్

**తెలంగాణ వీణ/ఉస్మానియా యూనివర్సిటీ:** బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదినాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి నరేశ్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్ కేసీఆర్ కప్ - 2024ను నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన బ్రోచర్‌ను ఉస్మానియా యూనివర్సిటీ గెస్ట్‌హౌజ్‌లో బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగ బాలు హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ యువతలో క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించేందుకు ఇటువంటి టోర్నమెంట్‌లు ఉపయోగపడతాయని అన్నారు. క్రీడాకారుల్లో ఉత్సాహంతో పాటు మానసికోల్లాసానికి సైతం వీటితో పెంపొందించ వచ్చన్నారు. రాష్ట్ర స్థాయి టోర్నమెంట్‌లో మొదటి స్థానంలో నిలిచిన జట్టుకు రూ.50 వేలు, రెండవ స్థానంలో నిలిచిన జట్టుకు రూ.25 వేల నగదు బహుమతితో పాటు ట్రోఫీ అందజే స్తామని వివరించారు. రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీలు, అనుబంధ కళాశాలల విద్యార్థులు పెద్ద ఎత్తున ఈ టోర్నమెం ట్‌లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో బీఆర్ఎస్వీ నాయకులు శిగ వెంకటేశ్‌గౌడ్, మల్లేశ్, సురేశ్, రాజు, చందు, చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.




# వైయస్ఆర్ పెన్షన్ పెంపుదల

**- వైయస్ఆర్ పెన్షన్ కానుక రు.2750 నుంచి రూ.3 వేలకు పెంపు - జిల్లాలో 2,26,426 మందికి పెన్షన్ పెంపు ప్రయోజనం - జిల్లాకు మరో 4,096 పెన్షన్లు మంజూరు**

**- అన్నిరకాల పెన్షన్లు కలిసి 2,72,955 మందికి రూ. 81.53 కోట్లు విడుదల..**

**- పెన్షన్ పంపిణీలో జడ్పీ చైర్మన్ ఘంటా పద్మశ్రీ తో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్**




**తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో:** వైఎస్ఆర్ పింఛను" కానుక కింద జిల్లా వ్యాప్తంగా అన్నిరకాల పెన్షన్లకు సంబంధించి జనవరి నెలకు 2,72,955 మందికి రూ. 81.53 కోట్లు విడుదల చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ చెప్పారు. బుధవారం వైఎస్ఆర్ పెన్షన్ కానుక పెంచిన పెన్షన్ రూ. 3 వేలు అందించే కార్యక్రమంలో బాగంగా కాకినాడ లో జరిగిన కార్యక్రమం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాల్గొనగా ఏలూరు జిల్లా కలెక్టరేట్ లోని విసి సమావేశ మందిరం నుంచి జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, పెన్షన్ లబ్దిదారులతో కలిసి జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ పాల్గొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర సాహిత్య మండలి చైర్ పర్సన్ పిల్లంగోళ్ల శ్రీలక్ష్మీ, డిఆర్డిఏ పిడి డా. ఆర్. విజయరాజు, బి.సి. కార్పోరేషన్ ఇడి ఎన్. పుష్పలత, ఎస్ఇ కార్పోరేషన్ ఇడి కుముదినీసింగ్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెన్షన్ లబ్దిదారులకు నమూనా చెక్కును అందజేయడం తోపాటు మరికొంతమంది లబ్దిదారులకు జనవరి నెల పెన్షన్ మొత్తాన్ని అందజేశారు. వైఎస్ఆర్ పెన్షన్ కానుక అవగాహన గోడపత్రికలను ఆవిష్కరించారు. వి.సి. అనంతరం జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ జిల్లాలో ఫించన్ల పంపిణీ కార్యక్రమము ప్రజాప్రతినిధుల సమక్షములో ఈనెల 8 వ తేదీ వరకు ఆయా మండలాలు, , మున్సిపాల్టీల్లో నిర్వహిస్తున్నా మన్నారు. వైఎస్ఆర్ పెన్షన్ కానుక కింద ఏలూరు జిల్లాలో 2,26,426 మందికి వృద్ధాప్య, వితంతు, చేనేత, మత్స్యకార, కల్లుగీత కార్మికులు, చర్మకార్మికులు, ఒంటరి మహిళలకు జనవరి నుంచి రూ. 2,750/- నుంచి రూ. 3 వేలకు ప్రభుత్వం పెంపుదల చేసిందన్నారు. జిల్లాలో 2,26,426 మంది పెన్షన్లకు గాను పెంచిన మొత్తం కింద ప్రతినెలా అధనంగా రూ. 5.66 కోట్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అదే విదంగా వీటితోపాటు జిల్లాలో మిగిలిన ఇతర రకాల పెన్షన్ల తో కలిసి మొత్తం 2,72,955 మందికి రూ. 81.53 కోట్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఇందులో జనవరి నెల నుంచి కొత్తగా మంజూరు చేసిన 4వేల 096 పెన్షన్లు ఉన్నాయన్నారు. ఇతర పెన్షన్ల కింద 42 వేల 433 మంది లబ్దిపొందుతున్నారన్నారు.

జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ ఏలూరు జిల్లాలో 2019 నుంచి ఇప్పటి వరకు లక్షా 8 వేల 905 కొత్త పెన్షన్లు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మంజూరు చేయడం జరిగిందన్నారు. గత నాలుగున్నర ఏళ్లల్లో రూ. 1.47 లక్షలు చొప్పున ఒకోక్క అవ్వా, తాతల కుటుంబానికి ఇవ్వడం జరిగిందన్నారు. పెన్షన్ పెంపుతో మేనిఫెస్టో లో ఇచ్చిన హామీని నూరుశాతం అమలు చేసిన ఘతన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. గతంలో పెన్షన్ మంజూరు కావాలంటే ఎన్నో కష్టాలు ఉండేవని అయితో జగనన్న ప్రభుత్వం వచ్చాక పారదర్శకంగా సూర్యోదయంతోనే ఇంటి తలుపుతట్టి వాలంటీర్లు పెన్షన్ అందిస్తున్నారన్నారు. పాలగొలుసు అమృతరావు, అమీనాపేట, ఏలూరు.... తెల్లవారకముందే తలుపుతట్టి గుడ్ మార్నింగ్ చెప్పి తమలాంటి వృద్ధులకు వాలంటీర్లు పెన్షన్ అందిస్తున్నారన్నారు. ఇటువంటి మంచి పరిపాలన గతంలో ఎప్పుడూ చూడలేదన్నారు. గతంలో ఎవ్వరూ అమలు చేయనటువంటి ఎన్నో సంక్షేమ పధకాలను అమలు చేస్తున్న ఘతన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఎటువంటి రాబడిలేక నిరుత్సాహంతో ఉండే తమలాంటి వృద్ధులకు పెంచిన పెన్షన్ ఆయుష్షునిస్తుందన్నారు. అంతేకాకుండా ఇంటికే తెచ్చి రేషన్ ఇవ్వడం, ఆరోగ్యంకోసం ప్రత్యేక కార్యక్రమాలు ఇలా ఎన్నో కార్యక్రమాలు ప్రభుత్వం అమలు చేస్తున్నతరుణంలో తమలాంటి వారికి ఇంకా ఏమి కావాలన్నారు. నీలపల్లి పూర్ణచంద్రరావు, దివ్యాంగుడు బావిశెట్టివారి వీధి, ఏలూరు. దివ్యాంగుడైన తనకు ఇంతవరకు పెన్షన్ లేక ఎంతో ఇబ్బందిపడ్డాను. అయితే జనవరి నెలలో తనకు దివ్యాంగుల పెన్షన్ మంజూరు కావడం ఎంతో ఆనందంగా ఉంది. తనలాంటి దివ్యాంగుల కన్నీటి కష్టాలను పరిష్కరిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతగా ఉంటామన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం కింద బుధవారం 5 వైద్య శిబిరాల్లో 1597 ఓపి నమోదు...

**తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో/ఏలూరు:** జిల్లాలో రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం లో భాగంగా బుదవారం నిర్వహించిన 5 చోట్ల 1597 ఓ పి నమోదైందని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ తెలిపారు. ఏలూరు,జంగారెడ్డి గూడెం,నూజివీడు,చింతలపూడి ల్లో నిర్వహించిన 5 వైద్య శిబిరాల్లో 1,597 ఓ.పి. నమోదైయిందన్నారు. ఏలూరులో 433,జంగారెడ్డి గూడెం లో 273,నూజివీడులో 370,చింతలపూడి లో 521 ఓ పి నమోదు అయిందన్నారు.ఇందులో 709 మంది పురుషులు కాగా, 888 మంది మహిళలు ఉన్నారన్నారు. వారికి వైద్య పరీక్షలు చేయడం తోపాటు మందులు ఉచితంగా అందజేశామన్నారు. అదే విధంగా రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం కింద గతంలో పొందిన వైద్య సేవలకు అనుసంధాన వైద్య సేవలు లక్ష్యంగా నిర్ధేశించడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మంగళ, శుక్రవారంలో రెండుసార్లు, పట్టణ ప్రాంతంలో ఒక్కసారి ఈ వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**తెలంగాణ వీణ/మందమర్రి:** సావిత్రిబాయి పూలే 193వ జయంతి వేడుకలు బుధవారం పట్టణంలో బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఆమె భర్త మహాత్మ జ్యోతిరావు పూలే అడుగుజాడల్లో నడుస్తూ, సమాజానికి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారని కొనియాడారు. సావిత్రిబాయి పూలే గొప్ప సంఘసంస్కర్త, విద్యావేత్తని, మొట్టమొదటి దేశంలో స్త్రీలు చదువుకోవాలని స్త్రీల కోసం ప్రత్యేక పాఠశాల ఏర్పాటు చేసిన మొదటి ఉపాధ్యాయురాలు అని కొనియాడారు. ఆమె ను స్పూర్తి గా తీసుకొని స్త్రీలు అన్ని రంగాలలో పురుషులకు సమానంగా జీవించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మార్త కుమారస్వామి, రాంటెంకి దుర్గా రాజు, ములుమురు రమేష్ దూట రాజేంద్రప్రసాద్, దుర్గం సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యకు ప్రాధాన్యత: జిల్లా పరిషత్ చైర్‌పర్సన్




**తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో/ఏలూరు:** రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి ఏటా బడ్జెట్ లో 54 వేల కోట్ల రూపాయలకు పైగా నిధులు కేటాయించి ఖర్చు చేస్తున్నారని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ చెప్పారు. స్థానిక జిల్లా పరిషత్ చైర్ పర్సన్ క్యాంపు కార్యాలయంలో బుధవారం తనను కలిసిన పాత్రికేయులతో చైర్ పర్సన్ పద్మశ్రీ మాట్లాడుతూ పేదరికాన్ని పారద్రోలేది కేవలం విద్య మాత్రమేనని ముఖ్యమంత్రి బలంగా నమ్మి విద్యా వ్యవస్థలో పలు సంస్కరణలు అమలు చేస్తున్నారన్నారు. ప్రతీ పేదవాడికి ఉచిత విద్యను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు అమ్మఒడి, జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన, విదేశీ విద్యా దీవెన వంటి ఎన్నో కార్యక్రమాలను అమలు చేస్తున్నారన్నారు. 8వ తరగతి నుండి విద్యార్థులకు ట్యాబ్ లు కూడా అందించి ఉత్తమ మైన రీతిలో విద్యా బోధనా చేస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలు, వసతి గృహాలలు గతంలో శిధిలావస్థలో ఉండేయని, వాటిని నాడు-నేడు పధకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్ది, ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్య అందిస్తున్నారన్నారు. పాఠశాలలు, వసతి గృహాలలో పిల్లలు పౌష్టికాహార లోపం లేకుండా పూర్తి స్థాయిలో పౌష్టికాహారాన్ని అందిస్తున్నామని, వారంలో 5 రోజులపాటు గోడిగ్రుడ్డు, చికెన్ వంటి పౌష్టికాహారంతో పాటు చిక్కి వంటి అదనపు పౌష్టికాహారాన్ని కూడా అందిస్తున్నామన్నారు. వసతి గృహాలలో మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో కల్పించామని, విద్యార్థినీ, విద్యార్థులకు రగ్గులు, బెడ్ షీట్లు వంటివి కూడా అందించామన్నారు. చలికాలంలో విద్యార్థులకు వేడి నీళ్లు సౌకర్యం కూడా కల్పిస్తున్నామన్నారు. ప్రభుత్వ వసతి గృహాలలో మౌలిక సదుపాయాలు లేవని, సౌకర్యాలు లేవని ఎల్లో మీడియా అసత్యపు ప్రచారాలు చేస్తున్నారని, విద్యాభివృద్ధి ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తున్న ప్రభుత్వంపై బురద చల్లడం వంటి విధానం తగదన్నారు. జగనన్న విద్యా దీవెన కార్యక్రమం కింద జిల్లాలో 32 వేల మంది తల్లుల ఖాతాలు ప్రతీ ఏటా 353 కోట్ల రూపాయలకు పైగా జమ చేస్తున్నా మని, పూర్తి స్థాయిలో ఫీజు రేయింబర్సుమెంట్ చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా తాను ప్రతీ వారం ప్రభుత్వ పాఠశాలలను, వసతి గృహాలను సందర్శించి విద్యా బోధనా, మధ్యాహ్న భోజన పథకం మెనూను పరిశీలిస్తున్నానని, ఎక్కడా సిబ్బంది అలసత్వం కనపడలేదన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలలో విద్యా బోధనను మెరుగుపరచడంతో పాటు, వివిధ సబ్జెక్టు లలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, వారిపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించి, మంచి మార్కులతో ఉత్తీర్ణులు అయ్యేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకుంటున్నారన్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో జిల్లాలో విద్యా ప్రమాణాల స్థాయి మెరుగుపడిందని, వీటిని పరిశీలించి ఎల్లో మీడియా అసత్య ప్రచారాలు మానుకోవాలని పద్మశ్రీ చెప్పారు. సాంఘిక సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ సూర్యప్రకాశరావు, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖాధికారి ఆర్.వి. నాగరాణి, ప్రభృతులు పాల్గొన్నారు.

## దివంగత కాంగ్రెస్ నేత నోముల ఎల్లాగౌడ్‌కు ఘన నివాళులు



**తెలంగాణ వీణ/మందమర్రి:** దివంగత కాంగ్రెస్ నేత నోముల ఎల్లాగౌడ్ 4వ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు ఆయనకు ఘన నివాళులు అర్పించారు. బుధవారం నిర్వహిం చిన ఎల్లాగౌడ్ వర్ధంతి కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు, టిపిసిసి సభ్యుడు నూకల రమేష్, సీనియర్ కాంగ్రెస్ నేత సోత్కు సుదర్శన్ లు ముఖ్య అతిథులుగా హాజరై, ఎల్లాగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు మాట్లాడుతూ, ఎల్లాగౌడ్ కు కులం, మతం లేవని, ప్రతి ఒక్కరితో ప్రేమగా మాట్లాడే వ్యక్తి అని, అంతటి గొప్ప వ్యక్తి మన మధ్యలో ఉండటం అదృష్టంగా భావించాలని కొనియాడారు. ఆయనకు శత్రువులు లేరని, అందరు మిత్రులే అని, ఎవరికి ఆపద వచ్చిన ముందుండే వ్యక్తి అని తెలిపారు. ఎల్లాగౌడ్ నేటికీ అందరి మనస్సులోనే చిరస్థాయిగా నిలిచి ఉంటారన్నారు. పట్టణంలో ఎల్లాగౌడ్ విగ్రహం ఏర్పాటు చేయాలని, దానికి తన వంతు సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరు ఎల్లాగౌడ్ విగ్రహ ప్రతిష్టాపనకు స్వచ్ఛందంగా కృషి చేయాలని కోరారు. అనంతరం పిసిసి సభ్యుడు నూకల రమేష్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా చూసే వారని, పట్టణంలో ప్రస్తుతం ఉన్న నాయకులను తయారు చేసిన ఘనత ఆయన దక్కుతుందని కొనియాడారు. ప్రతి ఒక్కరు ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు సోత్కు సుదర్శన్ మాట్లాడుతూ, ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఎల్లాగౌడ్ ఆశీస్సులతో తాను ఈ స్థాయిలో ఉన్నానని, కష్టపడే కార్యకర్తలకు ఆయన ఎల్లప్పుడూ అండగా ఉండి, ప్రోత్సహించే వారని తెలిపారు. పార్టీలకు అతీతంగా ఎవరికి కష్ట వచ్చినా, ఆపద వచ్చిన, ముందుండి వారికి న్యాయం చేసే గొప్ప నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, నాయకులు నేరువట్ల శ్రీనివాస్, గడ్డం రజిని, మండ భాస్కర్, బత్తుల రమేష్, కాంపెల్లి సమ్మయ్య, గోగుల రాజయ్య, రాచర్ల రవి, ఎండీ జమీల్, దీకొండ శ్యాం గౌడ్, పైడిమల్ల నర్సింగ్, సుకూర్, వడ్లూరి సునీల్ కుమార్, బుర్ర ఆంజనేయులు, కనకం రాజు, పిండి ఐలయ్య, రమేష్, నరసింహ, సట్ల సంతోష్, ఆకారం రమేష్, రాజేందర్ గౌడ్, భాస్కర్ గౌడ్, దూలం కనకయ్య, మడిపల్లి వెంకటేష్, మహిళా నాయకురాలు పోచంపల్లి లక్ష్మీ, రాధా, స్వరూపా, స్రవంతి, బూడిద శంకర్, రెడ్డి ఐలయ్య, నోముల శ్రీనివాస్ గౌడ్, రమేష్ గౌడ్, జగదీష్, చోటే మియా, రావుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సామాజిక మాధ్యమాల్లో యువతుల్ని వేధిస్తున్న పోకిరి అరెస్ట్



**తెలంగాణ వీణ/హైదరాబాద్ :** ఇన్‌స్టాగ్రామ్ సామాజిక మాధ్యమం ద్వారా యువతుల్ని వేధిస్తున్న వ్యక్తిని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జిష్ణు కీర్తన్ అనే వ్యక్తి అమ్మాయి పేరుతో ఇన్‌స్టాగ్రామ్‌లో రెక్వెస్టులు పంపుతున్నాడు.అమ్మాయే అనుకొని నమ్మి పరిచయం పెరిగాక.. కొంతమంది అమ్మాయిలు తమ వ్యక్తిగత ఫొటోలు అతడికి పంపించారు. దీనిని ఆసరాగా తీసుకొని వాటిని సామాజిక మాధ్యమాల్లో పెడుతానని బెదిస్తుండటంతో బాధితులు పోలీసులను ఆశ్రయించారు. దీంతో పోలీసులు పోకిరి ఆట కట్టించి కటకటాల వెనక్కి పంపారు. సోషల్ మీడియా వాడేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# మహిళా మార్ట్ ఏర్పాటు

**తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో :** నూజివీడులో ఈనెల 6వ తేదీన వైఎస్ఆర్ చేయూత మహిళా మార్ట్ ప్రారంభం... జిల్లా కలెక్టర్ ను ఆహ్వానించిన నూజివీడు మహిళా మండలి సమాఖ్య..ఏలూరు జిల్లా నూజివీడు మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నూజివీడు లో ఈనెల 6వ తేదీ శనివారం ఉదయం 9.00 గంటలకు కొత్తగా ప్రారంభం కాబడుతున్న వైఎస్ఆర్ చేయూత మహిళా మార్ట్ ప్రారంభోత్సవానికి నూజివీడు మండల మహిళా సమాఖ్య పాలకవర్గ సభ్యులు , జిల్లా సమాఖ్య పాలకవర్గ సభ్యులు ఆహ్వాన పత్రిక ను జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ వారికి అందజేసి ఆహ్వానించారు. నూజివీడు మండలం లోని 62 గ్రామసంఘాలలోని 18,643 సభ్యులు ఒక్కొక్కరు రూ.200/- వాటాధనంతో కూడిన రూ. 36 లక్షల పెట్టుబడితో వైఎస్ఆర్ చేయూత మహిళా మార్ట్ ను ప్రారంభిస్తున్నారు.కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి డా. ఆర్. విజయరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వివేక్‌తో సమావేశమైన ఏరియా జిఎం మనోహర్



**తెలంగాణ వీణ/మందమర్రి:** మంచిర్యాల పట్టణంలోని చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్, గడ్డం వివేక్ వెంకటస్వామి తో సింగరేణి సంస్థ ఏరియా జనరల్ మేనేజర్ ఏ మనోహర్ బుధవారం కలిసి, వారితో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ, మొక్కను బహుకరించారు. అనంతరం ఏరియాలోని బొగ్గు గనుల స్థితిగతుల గురించి ఎమ్మెల్యేతో జిఎం మనోహర్ చర్చించారు.

## నేటి మహిళ లోకం సావిత్రిబాయిని స్ఫూర్తిగా తీసుకోవాలి

**తెలంగాణ వీణ/మందమర్రి:** నిజాయితీగా ఎటువంటి ప్రతిఫలం ఆశించకుండా, నిస్వార్థ సేవలతో అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం, అలుపెరుగని పోరాటం చేసిన సాహస వీర నారి సావిత్రిబాయి పులే అని, ఆమె జీవితాన్ని నేటి మహిళ లోకం స్ఫూర్తిగా తీసుకోవాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంవి గుణ, పట్టణ అధ్యక్షుడు కొండిల్ల శ్రీనివాస్ లు సూచించారు. బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు కొండిల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక సింగరేణి మనోవికాస్ పాఠశాలలో బుధవారం సావిత్రిబాయి పూలే 193వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పట్టణంలోని సింగరేణి మనోవికాస్ పాఠశాల విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేయించి, అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సురేఖ ను శాలువాతో ఘనంగా సత్కరించి, విద్యార్థులకు పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, దేశ మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని, స్త్రీల విద్యాభివృద్ధికి, పీడిత ప్రజల కొరకు కృషి చేసిన తొలి తరం మహిళ ఉద్యమకారిణి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి తడిగొప్పుల రవిరాజా, వర్కింగ్ ప్రెసిడెంట్ సకినాల శంకర్, పట్టణ ఉపాధ్యక్షుడు జాడ క్రాంతి కుమార్, యువజన అధ్యక్షుడు మూడారం శేఖర్, కార్యదర్శులు దామరపల్లి ప్రభాకర్, కట్కోజుల వేణు, పోలు సంపత్, మహారాజు సంపత్, మీడియా ఇంచార్జ్ మడ్డి వేణుగోపాల్, ఎండీ హుస్సేన్, సభ్యులు యోగానంద రావు, సత్యనారాయణ, ఎండి ఖాసీం, జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు రాయబారపు కిరణ్, నియోజకవర్గం యూత్ ఇంచార్జ్ బత్తుల సతీష్‌లు పాల్గొన్నారు.



## మంత్రి పొంగులేటి సహకారంతోనే ఐఎన్టీయూసీ గెలుపు

**- కొత్తగూడెం ఏరియా ఐఎన్టీయూసీ నాయకులు రజాక్**



**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం:** ఇటీవల సింగరేణిలో జరిగిన గుర్తింపు యూనియన్ ఎన్నికలో కొత్తగూడెం ఏరియా లో ఐఎన్టియుసిని ట్రేడ్ యూనియన్ గెలుపుకు విశేష కృషి చేసిన ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా నాయకులు ఎం.డి రజాక్ ను బుధవారం మైన్స్ రెస్క్యూ స్టేషన్ ఉద్యోగులు తదితర డిపార్ట్మెంట్లలోని ఉద్యోగులు శాలువ లతో ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ ఐఎన్టియుసి గెలిచిందంటే మంత్రి పొంగులేటి శీనన్న ఆశీస్సులే కారణమన్నారు. ఉమ్మడి జిల్లాలోని కోల్ బెల్ట్ ఏరియాలలో ఐఎన్టీయూసీ గెలవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జోసఫ్ కిషోర్, పెద్దులు, దుర్గా సింగ్, నరేష్, నాగ సాయి సందీప్, రాంబాబు, నాగేశ్వరరావు, ప్రభాకర్, సలీం, ప్రవీణ్, నవీన్,నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు, మిత్రులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.


## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



**తెలంగాణ వీణ/ములుగు :** వాజేడు మండలం పేరూరు గ్రామంలోని గ్రామ యువకుల ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే గారి 193వ జయంతి వేడుకలు జరుపుకున్నారు. భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు చదువుల తల్లి సావిత్రి బాయి పూలే గారిని దేశ మహిళలంతా స్ఫూర్తిగా తీసుకోవాలి. భారతదేశం చరిత్రలోనే మొట్టమొదటి మహిళా పాఠశాలను ప్రవేశపెట్టి మహిళలకు విద్య నేర్పించారు. సావిత్రిబాయి పూలే గారి ఆలోచన ఆశయాలను దేశ మహిళలంతా నెరవేర్చాలి. ఈ కార్యక్రమంలో పేరూరు గ్రామ కార్యదర్శి రమేష్, ఎఫ్ ఏ అరికిల్ల సమ్మయ్య, అరికిళ్ళ సర్వేశ్, తోర్రెం సంతోష్(సుబ్బన్న),నాని, సాగర్,రమేష్, సురేష్, అరవిందు, చింటు,నర్సయ్య, సమ్మయ్యా, బాలమల్లు, వెంకటేష్, చిరంజీవి, సిద్దు.. తదితరుల గ్రామ యువకుల, గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.

## ప్రజా పాలన గ్రామ సభలో కలెక్టర్

**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం:** ప్రజాపాలన దరఖాస్తుల్లో అన్ని అంశాలు పూరించే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. బుధవారం దమ్మపేట మండలం మొండివర్రే గ్రామ పంచాయతిలో జరుగుతున్న ప్రజాపాలన గ్రామసభను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామసభలో ప్రజలు ఇస్తున్న దరఖాస్తులు పరిశీలించి స్వయంగా అవగాహన కల్పించారు. ప్రతి దరఖాస్తును నిశితంగా పరిశీలించాలని సిబ్బందిని చెప్పారు. ప్రజాపాలన దరఖాస్తులతో పాటు ప్రజలు అందించే ఇతరత్రా చేయు దరఖాస్తులు సైతం తీసుకోవాలని రిజిస్టర్ లో నమోదులు చేయాలని చెప్పారు. ప్రజాపాలన దరఖాస్తులు ప్రతి ఇంటికి ఉచితంగా అందచేస్తున్నట్లు చెప్పారు. దరఖాస్తులు తీసుకోవడంలో ప్రజలకు ఎదురయ్యే సమస్యలు నివృత్తికి హెల్ప్ డెస్క్ లు ఏర్పాటుతో పాటు సహాయతకు ప్రభుత్వ సిబ్బంది మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యుల సేవలను వినియోగించుకోవాలని చెప్పారు. దరఖాస్తులు ఇవ్వడానికి గ్రామసభలకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా క్రమ పద్దతిలో దరఖాస్తులు స్వీకరించాలని తెలిపారు. ప్రజాపాలన దరఖాస్తులతో పాటు ప్రజలు ఇచ్చే ఇతర దరఖాస్తులు రిజిస్టర్ లో నమోదులు చేయాలని చెప్పారు. దరఖాస్తులను పరిశీలించిన కలెక్టర్ దరఖాస్తులో ప్రతి కాలాన్ని నింపు విధంగా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. అన్ని కాలాలు నింపడం వల్ల దరఖాస్తులు ఆన్లైన్ ప్రక్రియ చేయుట సులభమవుతుందని చెప్పారు. ప్రతి దరఖాస్తును రిజిస్టర్లో నమోదు చేస్తూ లబ్ధిదారులకు రసీదు అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ రమాకాంత్, తహసీల్దార్, ఎంపిడిఓ తదితరులు పాల్గొన్నారు.



## రైతుబంధు సహాయం డబ్బులను వెంటనే విడుదల చేయాలి

**- రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు**




**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:** 9రాష్ట్రంలో రబీ సీజన్ మొదలైనప్పటికీ రైతాంగానికి భరోసా కల్పించడానికి ప్రభుత్వం రైతుబంధు నిధులను విడుదల చేయకపోవడం సరైనది కాదని తక్షణం రైతుబంధు నిధులను విడుదల చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక మంచి కంటి భవన్లో జిల్లా అధ్యక్షుడు ఎలమంచిలి వంశీకృష్ణ అధ్యక్షతన జరిగిన తెలంగాణ రైతు సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడం కోసం ముందుకు కదలాలని ఆయన అన్నారు. ముఖ్యంగా రైతాంగానికి ఇచ్చిన హామీల్లో రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని రైతు భరోసా కింద సంవత్సరానికి ఎకరానికి 15000 రూపాయలు సహాయం అందిస్తామని వాగ్దానం చేశారని ఆయన గుర్తు చేశారు. ఇచ్చిన హామీలను తక్షణం అమలు చేయాలని కోరారు. ముఖ్యంగా రబీ సీజన్ ప్రారంభమైనప్పటికీ నేటికీ కేవలం ఎకరం లోపు రైతులకు మాత్రమే రైతుబంధు ఇచ్చారని మిగిలిన రైతాంగానికి రైతుబంధు అందలేదని ఆయన అన్నారు. గతంలో మాదిరిగానే రైతుబంధు అందరికీ అందజేయాలని అదేవిధంగా ప్రభుత్వం హామీ ఇచ్చిన ప్రకారం కౌలు రైతులకి రైతుబంధుని వర్తింపజేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు టిఆర్ఎస్ ప్రభుత్వం కొద్దిమందికి రుణమాఫీ చేసినప్పటికీ ఎక్కువమంది రైతాంగానికి రుణమాఫీ కాలేదని మొత్తం రైతాంగానికి 2 లక్షల రుణాలన్నీ మాఫీ చేసే విధంగా ఈ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు దాన్యం పొగాకు వేరుశనగ పంటలకు బాగా నష్టం వాటిల్లిందని అదేవిధంగా పత్తి మిర్చి పంటలకు వర్షాల వలన కొత్త వైరస్ వచ్చి పంటలు దెబ్బతిన్నాయని అటువంటి పంటలన్నిటికీ నష్టపరిహారం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు సర్వే చేసి పంట నష్టం అంచనాలను తయారుచేసి ప్రభుత్వం నష్టపోయిన రైతాంగాన్ని నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో వ్యవసాయ పరికరాలకి గతంలో రుణాలు ఇచ్చారని అటువంటి రుణాలు నేడు రుణమాఫీలో కలిపి మాఫీ చేయాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతంలో వ్యవసాయ మోటార్లకి పేర్లు మార్పిడి జరగటం లేదని తక్షణం పట్టాదారుల పేరు మీదకి మోటార్ల పేర్లను మార్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసాని ఐలయ్య జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ ఉపాధ్యక్షులు కున్సోత్ ధర్మ దొడ్డ లక్ష్మీనారాయణ సహాయ కార్యదర్శి కొండ బోయిన వెంకటేశ్వర్లు నాయకులు లక్ష్మీ నరసయ్య శంకర్ శ్రీకాంత్ జగన్నాథం శ్రీనివాసరావు కేశవరావు ఈశ్వర్ గడ్డం వెంకటేశ్వర్లు బుక్కా శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## దేశ మహిళలు సావిత్రిబాయి పూలే అడుగుజాడల్లో నడవాలి

**- బిఎస్పి నాయకుడు అర్షం చరణ్ మహారాజ్ పిలుపు**



**తెలంగాణ వీణ/వరంగల్ ప్రతినిధి:** హన్మకొండ జిల్లా ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ (కందిబండ) గ్రామానికి బిఎస్పి నాయకులు చెందిన అర్షం చరణ్ మహారాజ్ బుధవారం హన్మకొండ కేయూ క్యాంపస్ లో భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే 193వ జయంతి వేడుక సందర్భ ంగా జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా చరణ్ మహారాజ్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే 1831 జనవరి 3న మహారాష్ట్రలోని సతారా జిల్లాలోని నైగావ్ లో జన్మించారు ఆమె లక్ష్మీ మరియు కండోజి నెవేష పాటిల్ ల పెద్ద కుమార్తె వీరిద్దరూ మాలి కమ్యూనిటీకి చెందినవారు ఇప్పుడు ఇతర వెనుకబడిన కులానికి చెందినవారు (ఓబిసి) ఈమె 9 సంవత్సరాల వయసులో ఆమెకు 13 ఏళ్ల జ్యోతిరావ్ పూలతో వివాహం జరిగింది జ్యోతి బాగా ప్రసిద్ధి చెందిన జ్యోతి రావ్ పూలే కూడా మహిళ విద్యారంగంలో పనిచేసిన సంఘసంస్కర్త జ్యోతిరావ్ పెళ్లి తర్వాత సావిత్రిబాయిని ఇంట్లోనే చదివించారు1890లో జ్యోతిబా మరణించిన తర్వాత సావిత్రిబాయి సత్యశోధక్ సమాజ్ సంస్థ యొక్క పని ముందుకు తీసుకెళ్లారు సత్యశోధకు సమాజ్ (సత్య అన్వేషకుల సంఘం) దీనిని1873లో పూణేలో జ్యోతిరావ్ పూలే స్థాపించారు సత్యశోధక్ సమాజ్ అట్టడుగుల కులాలు షెడ్యూల్డ్ కులాలు షెడ్యూల్డ్ తెగలరకు విద్యను అందించడానికి మరియు సమాజంలోని దోపిడి సాంప్రదాయాల గురించి వారికి అవగాహన కల్పించే ఉద్దేశంతో స్థాపించబడింది ,సావిత్రి బాయి జీవితం సమాజానికి ఆదర్శమన్నారు భారతదేశ మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలుగా విద్యాభివృద్ధికి ఎంతగానో కృషి చేశారన్నారు పీడిత ప్రజలు స్త్రీల విద్య కోసం అహర్నిశలు పాటుపడిన మహోన్నతురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు అందుకు దేశంలో ఉన్న ప్రతి మహిళలందరూ పూలే అడుగుజాడల్లో నడవాలని ఆమెను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

## శ్రమనే నమ్ముకున్న ప్రతివారికీ కనీస వేతనం అమలు చేయాలి

**- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్**



**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:**రెక్కల కష్టంపై ఆధారపడి శ్రమ చేస్తున్న ప్రతివారికి కనీస వేతనాలు అమలు చేసేలా కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ చూపాలని సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఏజే రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొత్తగూడెం పట్టణంలో పలు ప్రాంతాల్లో పనిచేస్తున్న కార్మికుల వద్ద సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగింది. వారు ఎదుర్కొంటున్న సమస్యల్ని నాయకులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏజే రమేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి కనీస వేతనం అమలు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రతి కార్మికుడికి 26వేల వేతనం వచ్చేలా చూడాలని పేర్కొన్నారు. వాటి సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాలని కార్మికులకు పిలుపునిచ్చారు. అనేక సంవత్సరాల నుంచి వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులందరూ యజమానుల దృష్టికి తీసుకెళ్ళాలని వేతనాల విషయాలు చర్చ చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రస్తుతం కార్మికులకి 6 వేల నుండి 10 వేల రూపాయలు లోపే నెలసరి వేతనం ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చాలీచాలని జీతంతో కుటుంబాలను ఎలా పోషిస్తారనీ ప్రభుత్వం అర్థం చేసుకొని కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని ఏజే రమేష్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి జీ.పద్మ, డి వీరన్న, భూక్యా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి అయోధ్య శ్రీరాముని అక్షింతలు




**తెలంగాణ వీణ/వరంగల్ ప్రతినిధి:** వరంగల్ నగరంలోని రంగసాయిపేట భద్రకాళి మహిళా సంక్షేమ మండలి ఆధ్వర్యంలో బుధవారం అయోధ్య నుంచి వచ్చిన శ్రీ సీతారాముల అక్షతలు పంపిణీ కార్యక్రమం జరిగింది మూడో రోజు అక్షితల పంపిణీ రంగసా యిపేట పురవీధుల్లోని ప్రతి ఇంటికి అందజేయడం జరిగింది ఈనెల 22న అయోధ్యలోని శ్రీ రామ మందిరంలో శ్రీ బాల రాముని ప్రతిష్టాపన కార్యక్రమంలో ఉన్నందున అక్షితలతోపాటు ఆహ్వాన పత్రికలను రామ మందిరం ఫోటోను భద్రకాళి మహిళా సంక్షేమ మండలి ఆధ్వర్యంలోని మహిళలు అందజేయడం జరిగింది. అదేవిధంగా జైశ్రీరామ్ అనే నినాదంతో ప్రతి ఇంటిలో నామస్మరణ చేయించారు. ఈ కార్యక్రమంలో భద్రకాళి మహిళా సంక్షేమ మండలి బాధ్యులు పోతు రమాదేవి గజ్జి రమాదేవి చిట్ల సంధ్యారాణి కావటి రమాదేవి భైరశెట్టి కవిత బజ్జూరి జయ గౌరీ మిట్టపల్లి రమాదేవి మాటేటి శారద తిరునగర గీత పోతు ధనలక్ష్మి, పంగ అనుష సకినాల సునీత కావటం సరస్వతి బంగారి సుమలత గడదాసు రమాదేవి ఆకుతోట అనూష కుసుమ కవిత గాదె రమ పిట్ట మంజుల తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన అభయ హస్తం కావాలి: 11వ వార్డు కౌన్సిలర్ భూక్య శ్రీ నివాస్



**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:** అభయ హస్తం గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ ద్వారా పథకాల మంజూరు అమలుతో ప్రజాపాలన జన రంజకం అభయ హస్తం కావాలని 11వ వార్డు కౌన్సిలర్ భూక్య శ్రీనివాస్ ఆశాభవాన్ని వ్యక్తం చేశారు. బుధవారం 11వ వార్డులో జరిగిన ప్రజా పాలన గ్రామసభలో భాగంగా అభయ హస్తం గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణలో భాగంగా జరిగిన సమావేశంలో కౌన్సిలర్ మాట్లాడుతూ ప్రజల నుండి తీసుకున్న దరఖాస్తులు పారదర్శకంగా పరిశీలన చేసి నిజమైన లబ్ధిదారులకు పథకాలను మంజూరు చేసినప్పుడు ప్రభుత్వ పాలన జనరంజకంగా ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం టీం లీడర్ ఆర్ ఐ సూర్యనారాయణ మాట్లాడుతూ ప్రతి దరఖాస్తుకు జవాబుదారుతనంగా దరఖాస్తు నెంబరు కేటాయించి రసీదు ఇవ్వటం జరుగుతుందని ప్రజలందరూ దరఖాస్తుల సమయంలో అధికారులకు సహకరించి ప్రజా పాలన ద్వారా నిజమైన లబ్ధిదారులు లబ్ధి పొందాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ జూనియర్ అసిస్టెంట్స్ జి కృష్ణ, సుజిత, బిల్ కలెక్టర్స్ శేష కుమార్, రాజేశ్వరరావు, ఇస్లావత్ మౌలాల్ , కుమార్, అంగన్వాడి టీచర్ శ్రీదేవి, తులసి, రజిత, ఆర్పీలు కావేరి, జానకి, మున్సిపల్ వర్కర్స్ ప్రభుదాస్, లాలు, ఓదెలు, పద్మ కౌసల్య, హెల్త్ సూపర్వైజర్ పద్మావతి, ఏఎన్ఎం కవిత, ఆశా వర్కర్ భవాని తదితరులు పాల్గొన్నారు.


## జనవరి 3 తేదీని అంతర్జాతీయ మహిళా దినోత్సవ ప్రకటించాలి

**- మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు డాక్టర్ పసుల రాంమూర్తి, కెడల ప్రసాద్**



**తెలంగాణ వీణ/వరంగల్ ప్రతినిధి:** వరంగల్ జిల్లా శంభునిపేట చౌరస్తాలో ఉసిల్ల కుమార్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అధ్యక్షతన సావిత్రి భాయి పూలే జన్మధిన వేడుకలు ఘనంగా జరిగినవి. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు డాక్టర్ పసుల రాంమూర్తి హాజరై ప్రసంగించారు ముందుగా సావిత్రి బాయి పూలే చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారత దేశ చరిత్రలో మొదటి పంతులమ్మగా ఆమె అని అన్నారు భారతదేశంలో మనువాదుల కుట్ర వల్ల బీసీ ఎస్సీ ఎస్టీలకు అన్ని సామాజిక వర్గాల మహిళలకు విద్య లేకుండా చేశారని మండిపడ్డారు కానీ జ్యోతిరావు పూలే తన భర్త దగ్గర విద్యను అభ్యసించి తానే మహిళా పాఠశాలలను ఏర్పాటు చేసి మొట్టమొదటి గురువుగా రూ ఏర్పాటు చేసిన మహాత్మా సావిత్రిబాయి ఫోటోలు ప్రతి ఇంటిలో పెట్టుకొని సావిత్రిబాయి పూలే చరిత్రను ప్రజలందరికీ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు చెప్పాలని కోరారు అలాగే జనవరి మూడో తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం గా కేంద్ర ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు.కేడల ప్రసాద్ మాట్లాడుతూ పూలే దంపతులు గత 150 సంవత్సరాల క్రితం సత్య శోధక్ సమాజ్ అనే సంస్థను స్థాపించారు అని ఆ సంస్థ ఉద్దేశ్యం అవిద్య వల్ల మూఢ నమ్మకాలతో జీవిస్తున్న ప్రజలు విద్య ద్వారా చైతన్యం అయి, కనిపించే దానినే నమ్మాలి అని, కనిపించని దానిని విశ్వసించ వద్దు అనీ అజ్ఞానం అనే చీకటి నుండి వెలుతురు వైపు పయనించాలి అనీ అన్నారు సత్య శోధక్ సమాజ్ స్థాపించి 150 సంవత్సరాలు అవుతున్నందున ఈ సంవత్సరం మొత్తం వార్షికోత్సవాలు జరుపు కోవాలి అని ప్రచురించిన కర పత్రాలు మరియు వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు అనంతరం బాట సారులకు అరటి పండ్లు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కేయూ జేఏసీ చైర్మన్ కత్తెరపల్లి దామోదర్ ప్రసాద్ ఎండి యాకుబ్ కారు శ్రీపాల్ బన్న కృష్ణ కడిదల చంద్ర మౌళి కత్తెరపల్లి గంగరాజు ఈగ నాగరాజు వక్కల కుమార్ రౌతు శ్రీనివాస్ మేడిగె సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పీర్జాదిగూడలో వైద్యం వికటించి వ్యక్తి మృతి



**తెలంగాణ వీణ/పీర్జాదిగూడ:** వైద్యం వికటించి వ్యక్తి మృతి చెందిన సంఘటన మేడ్చల్ జిల్లా మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం..యాదాద్రి భువనగిరి జిల్లా బీబీ నగర్ మండలం కొండమడుగు గ్రామానికి చెందిన వెంకటేశ్‌గౌడ్ (45) ఓ ప్రవేటు పాఠశాల నిర్వహిస్తున్నాడు. భార్య వైష్ణవి, ఇద్దరు పిల్లలతో స్థానికంగా ఉంటున్నాడు. అయితే గత నెల 30వ తేదీన వెంకటేష్‌కు యాక్సిడెంట్లై ఎముక విరగడంతో చికిత్స కోసం పీర్జాదిగూడలోని శ్రీకర దవాఖానలో చేరాడు. ఆపరేషన్ చేసిన వైద్యులు మూడో రోజులు దవాఖానలో ఉంచుకుని మంగళవారం అర్ధరాత్రి సమయంలో మృతి చెందాడని తెలిపారు. దీంతో బోన్ ఫ్యాక్చరై వచ్చి మృతిచెందడంతో బంధువులు దవాఖాన ఎదుట బైటాయించారు. వైద్యుల నిర్లక్ష్యం నిర్లక్ష్యం వల్లే వెంకటేష్ మృతి చెందాడని తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ బంధువులు, పలు రాజకీయ పార్టీల నాయకులు ఆందోళన చేపట్టారు.

## మహిళల చదువు,అభ్యున్నతి కోసం జీవితాంతం కృషి చేసిన సావిత్రిభాయి పూలే



**తెలంగాణ వీణ/కాప్రా :** బ్రహ్మణీయ భావజాలాన్ని ధిక్కరించిన క్రాంతికారి సావిత్రిభాయి పూలే అని అఖిల భారత యువజన సమాఖ్య (ఏ ఐ వై ఎఫ్) మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్ అన్నారు. సావిత్రిభాయి పూలే 193వ జయంతిని ఏ ఐ వై ఎఫ్ ఆధ్వర్యంలో ఈసీఐఎల్ లోని నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ వద్ద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏ ఐ వై ఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ భారతదేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలుగా పేరు గడించారన్నారు. సావిత్రిబాయి పూలే గారు 1831 జనవరి 3వ తేదీన మహారాష్ట్ర రాష్టం సతారా గ్రామం లో సావిత్రి జన్మించారన్నారు.సంఘుసంస్కర్త అయిన జ్యోతిరావు పూలేను వివాహం చేసుకొని తన భర్త సహాయంతో చదువుకొని ఎంతో మంది మహిళలకు చదువు నేర్పిన ఘనత సావిత్రిబాయి పూలే అని కొనియాడారు.బాల్య వివాహాలకు వ్యతిరేకంగా, సతీసహగమనానికి వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు చేశారన్నారు. మగవారికి మాత్రమే చదువుకునే పరిస్థితులలో నుండి ఆడవారు కూడా చదువుకునే స్థితికి తీసుకొచ్చిన మహా గొప్ప వ్యక్తి అని అన్నారు. సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని పురస్కరించుకొని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నేతలు భరత్,రవి, విజయ్, కిరణ్, నర్సింహా, మధురిమ, కీర్తన్, రవళి, సరిత తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిసిన ఓయూ విద్యార్థులు



**తెలంగాణ వీణ/ఓయూ:** టీపీసీసీ అధికార ప్రతినిధి, ఓయూ జేఏసీ చైర్మన్ లోకేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఓయూ విద్యార్థులు బుధవారం తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను, మంత్రి పొన్నం ప్రభాకర్ను సచివాలయంలో వ ర్యాదపూర్వకంగా కలిసారు. అంతకు ముందు విద్యార్థులు ఓయూ ఆర్ట్స్ కాలేజీ నుండి తెలంగాణ సచివాలయం వరకు భారీ సంఖ్యలో బస్సుయాత్రగా తరలివచ్చారు. అనంతరం భట్టి విక్రమార్కను శాలువాలతో ఘనంగా సన్మానించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లోకేష్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలను, అక్రమాలను ఎండగడుతూ భట్టి విక్రమార్క చేపట్టిన 1365 కిలో మీటర్ల పాదయాత్ర ప్రజల్లో చైతన్యాన్ని నింపిం చన్నారు. అదేవిదంగా కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సామాజిక న్యాయం జరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు.వినయ్ యాదవ్, రామ్ చంద్రయ్య, గుండ్రాతి వీరు యాదవ్, వికాస్ యాదవ్, ఒరుగంటి విష్ను , శ్రీను, మనోహర్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హుల అందరికి అభయహస్తం

**- ఉప్పల్ కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్ రెడ్డి**




**తెలంగాణ వీణ/ఉప్పల్:** తెలంగాణ నూతన ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారంటీలను అర్హులైన ప్రతి ఒక్కరూ అభయహస్తం కింద ఆరు గ్యారెంటీ లకు దరఖాస్తు చేసుకోవాలని ఉప్పల్ కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్ రెడ్డి కోరారు. బుధవారం ఉప్పల్ డివిజన్ లోని శాంతినగర్ లో ప్రజా పాలన కేంద్రాన్ని ప్రారంభించి రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఎప్పుడూ లేని విధంగా ప్రజాపాలనను అందుబాటులోకి తెచ్చారని గుర్తు చేశారు. గత పాలకులు ప్రజలను కలిసేందుకు కూడా ఇష్టపడలేదన్నారు. సంక్షేమ పథకాలు అర్హులకు అందలేదన్నారు.గత పాలనకు భిన్నంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రజావాణి ప్రజా పాలన వంటి కార్యక్రమాలతో ప్రజలకు మెరుగైన పాలనను అందిస్తున్నట్టుగా తెలిపారు. సీఎంగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన వారంలోపే 6 గ్యారంటీలలో రెండు గ్యారెంటీలను అమలు చేశారని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో అన్ని పథకాలను అమలు చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరూ 6 గ్యారంటీలకు దరఖాస్తు చేసుకొని లబ్ధి పొందాలని సూచించారు.కార్యక్రమంలో ఏ బ్లాక్ ఎస్ సి సెల్ అధ్యక్షులు లింగంపల్లి రామకృష్ణ,తిక్క ప్రకాష్, డివిజన్ ఉపాధ్యక్షులు అల్వాల భాస్కర్, జనరల్ సెక్రరీ జనగాం రామకృష్ణ,వర్కింగ్ ప్రెసిడంట్ ఏలుగుల అనీల్ కుమార్,బూడిద చెందు, పాలడుగు లక్ష్మణ్, ఢిల్లీ చంద్రశేఖర్ రెడ్డి,రఘు గుప్తా, మహిళా సీనియర్ నాయకులు రుతమ్మ , గుండేలీ అనిత జనగాం విజయ (నాని),త్తపట్ల సౌమ్య ,తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా శారదా మాత జయంతి వేడుకలు



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** దివ్యజనని శ్రీ శారదాదేవి 171వ జయంతి వేడుకలు హైదరాబాద్ దోమల్‌గూడలోని శ్రీరామకృష్ణ మఠంలో కన్నుల పండువగా జరిగాయి. ఉదయం సుప్రభాతం, మంగళహారతి, భజనలతో జయంతి వేడుకల ప్రారంభం అనంతరం దేవాలయ ప్రదక్షిణం, లలితా సహస్రనామ పారాయణం, హెూమం కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా హైదరాబాద్ రామకృష్ణ మఠం అధ్యక్షుడు స్వామి బోధమయానంద శారదాదేవి జీవితం, సందేశంపై ప్రసంగించారు. మధ్యాహ్నం దివ్యజనని శ్రీ శారదాదేవి చలనచిత్రాన్ని ప్రదర్శించారు. అనంతరం శారదా మాత బెంగళూరు రాక్ నమూనా వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో రామకృష్ణ మఠం స్వాములు, భక్తులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రి బాయ్ పూలె జయంతి ఉత్సవాలు



**తెలంగాణ వీణ/ఓయూ:** సావిత్రి బాయ్ పూలె జయంతి ఉత్సవ కార్యక్రమానికి ముఖ్య అధితులు మాజీ ఎమ్మెల్సీ దిలీప్ కుమార్, యూనివర్సిటీ జె ఎ సి నాయకులు జంపాల రాజేష్ కార్యక్రమాన్ని ఉద్దేశించి టీఎస్ పి రాష్ట్ర అధ్యక్షులు జంపాల రాజేష్ మాట్లాడుతూ దేశం లొ స్రీల అభ్యున్నతి కోసం పోరాడి వారిలో సావిత్రి బాయ్ పూలె మొదటి స్థానంలో ఉంటారని, దేశం లొ ఇంకా స్రీలు అనేక రకాల వివక్షతను ఎదురుకుంటున్నారు. సమాజం మీకంటూ ఒక సుస్థిర స్థాన్నని సంపాదించుకోవలనంటే రాజ్యాంగం కల్పించిన హక్కులను అందిపుచుకొని మీ ఆత్మ గౌరవన్నీ కాపాడుకోవాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ తొ నూతనం గా ఏర్పడిన ప్రభుత్వం తెలంగాణ రాష్టం లొ మహిళ హక్కులను పూర్తి స్థాయిలో అమలుచేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు అదేవిధంగా ప్రభుత్వ కార్యాలయాలకు సావిత్రాబాయి పూలే పేరు పెటి, మహిళా యూనిసర్సిటీ ని ప్రారంభించాలని పేర్కొన్నారు.సావిత్రిబాయి పూలే, 1831 జనవరి 3-1897 మార్చి 10 భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి. ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతీరావ్ పూలే భార్య. కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె, తన భర్తతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించింది.కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారు. నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేసింది. సమాజంలోని కులతత్వం, పురుషాధిక్య ధోరణులు కలిగిన చాలామంది పండిత మేధావులందరికీ కూడా ఆమె కేవలం జ్యోతిరావు పూలే భార్యగా మాత్రమే తెలుసు. కానీ ఆమె ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు. పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి.కేంద్ర ప్రభుత్వ మహిళల పట్ల మొండి వైఖరిని వీడి వారికి తగిన రాజకీయ వాటా వాళ్ళకి ఇస్తూ, స్రీల అభ్యున్నతి కృషిచేయాలని, లేని యెడల దేశం లొ ఉన్న అన్ని విద్యార్థి సంఘాల ఏకం చేసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తా.. అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ పి విద్యార్థి నాయకులు భూషణ్, బారీ అశోక్, వెంకట్ తిమ్మనగారం, సోమేష్,విజయ్‌లు పాల్గొన్నారు.

## శ్రీకర హాస్పిటల్ వద్ద ఆందోళన చేస్తున్న మృతుని బంధువులు



**తెలంగాణ వీణ/ఉప్పల్:** పీర్జాదిగూడ శ్రీకర హాస్పిటల్ వద్ద ఆందోళన చేస్తున్న మృతుని బంధువులకు మద్దతుగా నిలిచిన,కాంగ్రెస్ నాయకులు, పీర్జాదిగూడ నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి,శ్రీకర హాస్పిటల్ వ్యాపారం చేస్తుందన్నారు, హాస్పటల్ ముందు ధర్నానిర్వహించారు.వైద్యం కోసం వచ్చే ప్రజల నుండి లక్షల డబ్బులు దోచుకొని అధికారులకు, నాయకులకు పంపిణీ చేస్తున్నారని తెలిపారు.వెంటనే పీర్జాధిగూడ శ్రీకర హాస్పిటల్ ని సీజ్ చేయాలని, అధికారులను డిమాండ్ చేశారు.మృతుని కుటుంబానికి న్యాయం జరిగే వరకు నిరసన వ్యక్తం చేస్తామని తుంగతుర్తి రవి తెలిపారు.మేడిపల్లి శ్రీకర హాస్పిటల్ లో చికిత్స పొందుతూ వెంకటేష్( 46)మృతి.వైద్యుల నిర్లక్ష్యమే వెంకటేష్ మృతి కి కారణమనిహాస్పిటల్ ముందు బంధువులు, ఆందోళన చేపట్టారు.యాదాద్రి భువనగిరి జిల్లా కొండమడుగు గ్రామానికి చెందిన వెంకటేష్ మూడు రోజుల క్రితం యాక్సిడెంట్లో ఎముక విరగడంతో శ్రీకర హాస్పిటల్లో అడ్మిట్ అయ్యాడని ఆపరేషన్ తర్వాత కూడా బాగానే ఉన్నాడని రాత్రి చనిపోయాడని వైద్యుల నిర్లక్షమే కారణమంటూ.. వెంకటేష్ కుటుంబానికి న్యాయం చేయాలని కాంగ్రెస్ నాయకుల డిమాండ్..

## నాలాల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**తెలంగాణ వీణ/మల్కాజిగిరి ( మెదక్) :** ప్రజల సమస్యలను పరిష్కరించడానికి నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం మల్కాజిగిరి డివిజన్ దుర్గనగర్‌లోని నాలా, రామకృష్ణాపురం చెరవు కట్టను, వాజ్‌పేయినగర్ బస్ స్టాపు వద్ద డ్రైనేజీని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీలు, బస్తీలలో ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాదాన్యం ఇస్తానని హామీ ఇచ్చారు.వరద ముంపు రాకుండా నాలాల అభివృద్ధిపనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఇప్పటికే జరుగుతున్న బాక్స్ డ్రైన్ నిర్మాణపనులను అధికారులతో పరిశీలిస్తామని అన్నారు. బండ చెరువు నుంచి వచ్చే వరద నీటిని మళ్లించి లాలాపేట్ నాలాలో కలపడానికి గల అవకాశాలు పరిశీలిస్తానని వెల్లడించారు. రామకృష్ణాపురం చెరువు అభివృద్ధికోసం గత ప్రభుత్వం దాదాపు రూ. 80 కోట్లు మంజూరుచేసిందని గుర్తు చేశారు.భగత్‌సింగ్‌నగర్ బస్తీ వాసులకు రోడ్డు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నట్లు గుర్తించామని, అధికారులతో సర్వే నిర్వహించి రోడ్డును ఏర్పాటు చేస్తామని అన్నారు. బాలసరస్వతినగర్‌లో షాదాన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ జీఎం సునీల్, డీజీఎం భాస్కర్, మాజీ కార్పొరేటర్ జగదీష్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఓయూ నుండి చెరువుగట్టు వరకు విద్యార్థి నాయకుల పాదయాత్ర



**తెలంగాణ వీణ/ఓయూ:** అవినీతి కుటుంబ పాలన అంతమే కాంగ్రెస్ ప్రజాపాలన వచ్చిన సందర్భంగా, మరియు కోమటిరెడ్డి బ్రదర్స్, నకేరకల్ ఎమ్మెల్యేగా వేముల వీరేశం భారీ మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా , వేముల వీరేశం అనుచరులు ఓయూ జెఏసీ వైస్ ప్రెసిడెంట్ పిసిసి రాష్ట్ర నాయకులు నోముల శేష యాదవ్ ఆధ్వర్యంలో టి ఎస్ పి జాక్ స్టేట్ ప్రెసిడెంట్ ఓయూ కాంగ్రెస్ నాయకుడు వలిగొండ నరసింహ సమన్వయకర్తగా 50 మంది విద్యార్థులతో కూడిన బృందం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ నుండి చెరువుగట్టు వరకు పాదయాత్ర బుధవారం మొదలు కావడం జరిగింది, యాత్ర ను మాజీ ఎమ్మెల్సీ దిలీప్ కుమార్ సోషల్ సైన్స్ డిన్ ప్రూఫ్ . అర్జున్ రావు జెండా ఊపి ప్రారంభిచారు.ఈ కార్యక్రమంలో నాయకులు జంపాల రాజేష్ ,ఉదయ్ కుమార్, శ్రీధర్ దయాకర్, ఏఐవైఫ్ ఉదయ్, రెడ్డి శ్రీను ,అజయ్,బండి నరేష్ పద్మయాదవ్,నల్లలత ,బోనాల నగేష్‌లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన ఉద్యమ నాయకురాలు సంధ్యారాణి



**తెలంగాణ వీణ/ఉప్పల్:** ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి క్యాంపు కార్యాలయం సైనిక్పురి నందు కలిసి శాలువాతో సన్మానం చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు, ఉద్యమకారులను ఆదుకోవాలని మహిళలను ప్రోత్సహించాలని రాజకీయంగా మహిళలకు అన్ని హక్కులు కల్పించాలని కోరారు, ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు సంధ్యారాణితో రాణి రెడ్డి తదితర మహిళలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ అధ్యక్షులు మల్లెపూల శ్రీ కాంత్ యాదవ్



**తెలంగాణ వీణ/జవహర్‌నగర్:** డా. బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బుధవారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సరన శుభాకాంక్షలు తెలిపారు. సీఎం శ్రీకాంత్ యాదవ్ ను ఆప్యాంగా పలకరించి పలు విషయాలపై చర్చించారు. ప్రజా పాలనలో భాగంగా ఆరు గ్యారంటీ పథకాలు ప్రతి కుటుంబానికి అందజేయడంలో కాంగ్రెస్ నాయకులు కృషి చేయాలని ముఖ్యమంత్రి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చినట్లు శ్రీకాంత్ యాదవ్ తెలిపారు.

## భద్ర్రాద్రి జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్



**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం:** భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీగా రోహిత్ రాజ్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం ఎస్పీ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ వినిత్ జి మరో ప్రాంతానికి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో జిల్లా ఎస్పీగా రోహిత్ రాజ్ ను నియమించడం జరిగింది. జిల్లాలో గతంలో పాల్వంచ, భద్రాచలం రోహిత్ రాజ్ ఏఎస్పీగా బాధ్యతలు నిర్వహించిన విషయం తెలిసిందే.

## ప్రజా సమస్యలపై ప్రజాపాలన దరఖాస్తు

**- కత్తుల భాస్కర్ రెడ్డి**



**తెలంగాణ వీణ/సిద్దిపేట జిల్లా:** సిద్దిపేట జిల్లా చేర్యాల మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో ప్రజా సమస్యలపై ప్రజా పాలనలో దరఖాస్తు చేయడం జరిగిందని కత్తుల భాస్కర్ రెడ్డి అన్నారు ఈ సందర్భంగా కత్తుల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ సమస్యలపై ప్రస్తావించడం జరిగిందని అని అన్నారు ప్రజాసమస్యలైన బస్టాండు, ఆరోగ్య ఉప కేంద్ర భవనం, వివిధ గ్రామాలకు లింక్ రోడ్లు, డ్రైనేజీ సమస్య, పోతిరెడ్డిపల్లి నుంచి పెద్దిరాజుపేట వరకు రోడ్డు సమస్య వివిధ రకాల సమస్యలను పరిష్కరించడం కోసం ప్రజా పాలనలో దరఖాస్తు చేయడం చేయడం జరిగిందని అని అన్నారు.

## సావిత్రిబాయి పూలే 193వ జన్మదిన వేడుకలు



**తెలంగాణ వీణ/ములుగు:** దళిత సంఘాల ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 193 వ జన్మదిన వేడుకలను ఏటూర్ నాగారం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద బుధవారం ఘనంగా నిర్వహించిసావిత్రిబాయిపూలే చిత్రపటానికినివాళులర్పించారు. డిఎస్పీ ములుగు జిల్లా ఇంఛార్జి నెగరకంటి సురేష్ మహారాజ్ అధ్యక్షతన ముఖ్య అతిథిగా యం.ఆర్.పిఎస్, యంఎస్పీ మలుగు నియోజకవర్గ ఇంచార్జి వావిలాల స్వామి మాదిగ హాజరై మాట్లాడుతూ ఈ దేశంలో మొదటిసారి 1848లో పాఠశాలలు ప్రారంభించి బీసీ ఎస్సీ ఎస్టీలకు మరియు అగ్రవర్ణాల్లో ఉన్నటువంటి మహిళలకు కూడా చదువు కావాలని పోరాటం చేసి మొదటిసారి చదువు చెప్పిన తల్లి సావిత్రిబాయి పూలే ,అలాగే ఈ సమాజంలో ఉన్నటువంటి బడుగు బలహీన వర్గాల ప్రజలే నా కుటుంబం అని పిల్లల్ని కూడా వద్దనుకొని అణగారిన ప్రజల శ్రేయస్సు కొరకై ప్లేగు వ్యాధి నివారణకు కూడా కృషిచేసి అనగారిన వర్గాలకు ఆశాజ్యోతి గా నిలిచారు సావిత్రిబాయి పూలే అని గుర్తు చేశారు.. భర్త జ్యోతిరావు పూలే గారి అడుగుజాడలో నడుస్తూ ఎంతో కృషి చేసినటువంటి సావిత్రిబాయి పూలే ఆశయాలను మహిళలందరూ గుర్తు చేసుకొని ఆమె అడుగు జాడలలో నడవాలని పిలుపునిచ్చారు.అలాగే మొన్న కొండగొర్ల రాజేష్ పై జరిగినటువంటి భౌతిక దాడిని దళిత సంఘాలు ఖండిస్తున్నామని అలాగే ఇంకెప్పుడూ ఇలాంటి సంఘటన జరగకుండా చూసుకొని జాగ్రత్త పడాలని కూడా ముక్త కంఠం తో అయ్యప్ప స్వాముల కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏడీస్ఎస్ రాష్ట అద్యక్షులు తిప్పనపల్లిసుదర్శన్,అడస్ ఏడీస్ఎస్ రాష్ట వర్కింగ్ ప్రెసిడంట్ పరికి శ్రీనివాస్, మాలమహానాడు రాష్ట నాయకులు చిట్టిమళ్ళ సమ్మయ్య, మాలమహానాడు రాష్ట కార్యదర్శి గొస్కుల రాంబాబు, అంబేద్కర్ సంఘం ప్రచార కార్యదర్శి దికొండ కాంతారావు, నేతకని సంఘం జిల్లా అధ్యక్షులు జాడి రాంబాబు,పైడిపల్లి వేంకటేశ్వర్లు, కవిరి అర్జున్. కొడగోర్ల పోషయ్య, కావిరి సంతోష్, గుగ్గిల్ల సురేష్, పలిగొండ యాదగిరి,బిఎస్పీ నియోజకవర్గ కార్యదర్శి కుమ్మరి రాంబాబు , బిఎస్పీ మండల అధ్యక్షులు ఏంపెల్లి రాజు, బలుసుపటి రాజు, మాదరి రాంబాబు, ఉద్యోగ సంఘం నాయకులు కర్నే రమేష్,,వాసంపల్లి సాంబిశివరావు, దళిత సంఘాల నాయకులు కర్నె వెంకటేష్, కర్నె సంపత్, కర్నె ఆది నారాయణ, జగజంపుల సమ్మయ్య, పరికి వేణుగోపాల్, అకుదరి గాంగదర్, దేపక సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## చెత్త కుప్పలో ఫాస్ట్ ఫుడ్ సెంటర్



**తెలంగాణ వీణ/వరంగల్ ప్రతినిధి:** వరంగల్ జిల్లా నర్సంపేట మండలం లక్నపెల్లి శివారి బాలాజీ ఇంజనీరింగ్ కాలేజ్ ఎదురుగా ఫాస్ట్ ఫుడ్ సెంటర్ పక్కన దుర్వాసనతో ఉన్న పాడైన పదార్థాలు దంపింగ్ యార్డ్ లో వేయకుండా రోడ్డు పక్కనే వేసిన దృశ్యం వరంగల్ టు నర్సంపేట మెయిన్ రోడ్డు బాలాజీ ఇంజనీరింగ్ కాలేజ్ ఎదుట ఉన్న ఫాస్ట్ ఫుడ్ సెంటర్ కి ఎక్కువ వెళ్ళ తినేది విద్యార్థులే ఆ పదార్థాలు ఈగలు దోమలు వాలిన ఫుడ్ తింటే ఫుడ్ పాయిజన్ అయ్యే ప్రమాదం ఉంది అసలే కరోనా కదలిక ఈ టైం లో ఇలా ఎక్కడపడితే అక్కడ చెత్తను వెయ్యొద్దని ప్రభుత్వం దంపింగ్ దంపింగ్ యాడ్ కట్టించడం జరిగింది ఎన్ని హెచ్చరికలు ఇచ్చినా కూడా అర్థం కావట్లేదు ఇలా చేస్తున్న వ్యక్తులపై వెంటనే చర్యలు తీసుకోవాలని మరియు ఫుడ్ సెక్యూరిటీ అధికారులు ఇలాంటి సంఘటనలు వెంటనే యాక్షన్ తీసుకోవాలని ఇలాంటి యాజమాన్యంపై వెంటనే చర్యలు తీసుకోవాలని అంటున్నారు.

## పోలవరంలో జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభహెూత్సవం

**తెలంగాణ వీణ/పోలవరం:** మండల కేంద్రంలో మండల గుణపర్తి వెంకట సత్యనారాయణ ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా ఉమ్మడి బస్సు గోదావరి జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్ పోలవరం జనసేన పార్టీ ఇన్చార్జి చిర్రి బాలరాజు పాల్గొని జనసేన పార్టీ మండల కార్యాలయాన్ని ఘనంగా ప్రారంభోత్సవం చేశారు.ప్రతి మండలాల్లో కార్యాలయాలను ప్రారంభిస్తున్నామని, కళ్యాణ్ ఆశయాలు, పార్టీ సిద్ధాంతాలు ప్రజల్లోకి ఎలా తీసుకువెళ్ళడానికి అందరు కష్టపడాలని, సమయం తక్కువ ఉన్నందున ప్రతీ ఒక్కరం భాద్యతగా పని చేసి అధికారంలోకి రావడంలో భాగస్వాములవ్వాలని, అఖండ మెజారిటీ తీసుకువచ్చి పవన్ కళ్యాణ్ బహుమతి ఇవ్వాలని, అసమర్థ పాలనకు చరమ గీతం పాడాలన్నారు.ఎమ్మెల్యే చేతకానితనం, అసమర్థత వల్లే టికెట్ కూడా ఇవ్వలేదని, ఇతరులు పోటీచేయ్యకుండా తన భార్యకే టికెట్ తెచ్చుకున్న ఎమ్మెల్యే అని ఏద్దేవా చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి పాదం కృష్ణ మద్దు తేజా పసుపులేటి రాము తోట రవి మెట్ట బుచ్చిరాజు మేక రామ్మోహన్ భువనేశ్వరి తెలగం శెట్టి రాంప్రసాద్, కురసం రమేష్, చీకట్లో సాయి కృష్ణమూర్తి, మామిడిపల్లి వరప్రసాద్,వనిమిరెడ్డి సీతయ్య,మామిడిపల్లి వెంకట స్వాతి, మల్లాడి సునీల్, కిషోర్, రాధాయ్య,మండల కమిటీ గ్రామ కమిటీ సభ్యులు, రెండు రాష్ట్రాల ఉత్తమ రైతు అవార్డు గ్రహీత ఉప్పల సత్యనారాయణ, వీర మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు




**తెలంగాణ వీణ/సిద్దిపేట జిల్లా:** సిద్దిపేట్ జిల్లా ధూలిమిట్ట చదువుల తల్లి స్త్రీ జాతి విముక్తి కోసం అహర్నిశలు కృషిచేసిన గొప్ప సంఘసంస్కర్త, త్యాగశీలి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా, దూల్మిట్ట మండల కేంద్రంలో చిత్రపటానికి ఘనంగా నివాళు లర్పించడం జరిగింది. ప్రత్యేకంగా పురుషులతో సమానంగా స్త్రీలు కూడా చదవాలని, అంటరానితనం పోవాలని అందరికీ విద్య కావాలని కోరుతూ, పాఠశాలలు స్థాపించి, స్త్రీలకు చదువు చెప్పడంలో ముందు వరుసలో నిలిచారు. చదువే అన్ని సమస్యలకు పరిష్కారం చూపుతోందని, తాను విద్య నేర్చుకొని, టీచర్గా మారి చదువు చెప్పిన మహనీయురాలు, తన భర్త అయినా జ్యోతిరావూ పూలతో కలసి సామాజిక సమానత్వం కోసం, పోరాడిన త్యాగశీలి ఆశయాలను ముందుకు తీసుకుపోవలసిన అవసరం ఉందని గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు దుబ్బుడు వేణుగోపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ పోతరాజు లింగం, రచ్చ లక్ష్మయ్య, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గద్దల మహేందర్, వార్డు మెంబర్లు ఇస్కిల లింగం, తుమ్మ గోపి,అల్లెపు పరశురాములు, మరియు తాళ్ళపల్లి కనకయ్య, తూషలపురం రాజు,నాచవాని గణేష్, నచగొని చందు, బాల్నే రవి, సుద్దాల వినయ్, కొంగరి నారాయణ, నాచగోని రవికుమార్, గోట్టే రాజు, తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే 193వ జయంతి ఉత్సవాలు



**తెలంగాణ వీణ/వరంగల్ ప్రతినిధి:** బీఎస్పీ డివిజన్ అధ్యక్షుడు బుర్రి సాగర్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సంపేట నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ గుండాల మదన్ కుమార్ హాజరై పూలే దంపతుల ఫోటోలకు పూలమాలవేసి నివాళి అర్పించారు ఈ సందర్భంగా డాక్టర్ గుండాల మదన్ కుమార్ మాట్లాడుతూ భారత దేశంలో మొట్టమొదటి ఉపాధ్యాయురాలు అయినా సావిత్రి పూలే మహిళల విద్య కోసం మహిళల హక్కుల కోసం జీవితం మొత్తం త్యాగం చేసి మహిళల కోసం పాఠశాలలు ఏర్పాటు చేసి సమాజంలో మహిళలకు అన్ని హక్కులు కల్పించే విధంగా కార్యక్రమాలు చేసిన సావిత్రి పూలే గారికి ఆదర్శంగా మహిళలందరూ స్ఫూర్తితో అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందన్నారు మరి సావిత్రిబాయి పూలేను చిన్న వయసుని పెళ్లి చేసుకొని 13 సంవత్సరాల వయసు నుండి ఆమెకు అన్ని విధాల చదువు నేర్పి ఉత్తమ మొదటి ఉపాధ్యాయురాలు తీర్చేన ఘనత జ్యోతిరావు పూలే కే దక్కుతుందని మరి వారు ఆదర్శంగా మహిళల కోసం వారి ఇంటి నుండి మొదలుపెట్టి ఎన్నో ఇబ్బందులు గురైనప్పటికిని సామాజిక కార్యకర్తగా కుల రహిత సమాజాన్ని నిర్మాణం కోసం కృషి చేసిన గొప్ప వ్యక్తి జ్యోతిరావు పూలే అని అన్నారు.

## చుంచుపల్లిలో ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం

**- అధికారులు చూసిన మామూలుగా తీసుకుంటున్నారు - బడా వ్యాపారి కల్వర్టు కూల్చివేతపై జనం ఆగ్రహం - గిరిజన చట్టాలకు తూట్లు - ఇష్ట రాజ్యాంగ నిర్మాణాలు**



**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ ఆస్తులను కొందరు ధ్వంసం చేస్తున్న అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల మండల పరిధిలోని విద్యానగర్ ప్రాంతంలో ఒక వ్యాపారి ఏకంగా కల్వర్టునే కూల్చేసి నిర్మాణాలు కొనసాగిస్తుండడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కల్వర్టు కూల్చివేతపై కొందరు అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా వారు పరిశీలించి వెళ్లిపోయారు తప్ప ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదనే ప్రచారం జరుగుతుంది. నిబంధనలకు విరుద్ధంగా దుకాణం నిర్మాణం జరుగుతుందని ప్రజా సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. పొడవునా ఉన్న కల్వర్టును సగం వరకు నేలమట్టం చేసి దారి ఏర్పాటు చేసుకోవడం విచిత్రంగా ఉందని ప్రజలు గుసాయిస్తున్నారు. చుంచుపల్లి మండల కేంద్రంలో బహుళ అంతస్తులు ఏ నిబంధనల ప్రకారం నిర్మిస్తున్నారో అధికారులు చెప్పాలని పలువురు ప్రశ్నిస్తున్నారు.

### అధికారులు సీరియస్‌గా ఎందుకు స్పందించడం లేదు..?

సంవత్సరాల తరబడి కనబడుతున్న కల్వర్టును ఒక వ్యాపారి సగం వరకు నేలమట్టం చేసిన దీనిపై అధికారులు ఎందుకు సీరియస్ గా స్పందించడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. స్పందించకపోవడం వెనక పలు అనుమానాలకు తావిస్తుందని కొందరు బహిరంగంగా మాట్లాడుకోవడం గమనార్హం.

### కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్తా: హరి



చుంచుపల్లి మండలం విద్యానగర్ ప్రాంతంలో కల్వర్టు కూల్చివేత తీరుపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తానని మానవ హక్కుల సంఘం సభ్యులు బానోత్ హరినాయక్ స్పష్టం చేశారు. అధికారులు గట్టి చర్యలు తీసుకోకపోతే వారిపై సైతం ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

## ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డికి కష్టపడ్డ కాంగ్రెస్ కార్యకర్తల ఆవేదన వాదన

**- గత 10 సంవత్సరాల నుండి కష్టపడి ప్రతి కార్యకర్తలను గుర్తించి సముచిత స్థానం**

**తెలంగాణ వీణ/వరంగల్ ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రంలో కేసిఆర్ ప్రభుత్వం ప్రజలను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల నుండి రాష్ట స్థాయి నాయకుల వరకు ఇబ్బంది పెట్టి అన్యాయం అక్రమ కేసులు బనాయించి హత్యలు కుంటుంబాలపైన దాడులు చేయించారు ఇవి అన్నింటినీ భరిస్తూ మౌనంగా ఉన్న ఏకైక నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలని ఇది ప్రజల నోటి మాట ఇన్ని రోజులు చల్లా ధర్మారెడ్డి కి భయపడి ప్రజలను పట్టించుకోనోళ్లు కనీసం కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కష్టల్లో ఉంటే కన్నెత్తి చూడని వాళ్ళు టిఆర్ఎస్ పార్టీ విస్మరించిన హామీలను గత మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మరియు అతని అనుచరుల అవినీతి,అరాచకాలను దౌర్జన్యాలను ఏ ఒక్క సమస్యను కూడా ప్రశ్నించకుండా ఉన్నవాళ్లు.ఒక్క ధర్నాలకు రాస్తారోలకు రాని వాళ్ళు కనీసం ఒక ప్రెస్ మీట్ కు వెళ్తే చల్లా ధర్మారెడ్డి మమ్మల్ని చూస్తాడేమో అని గ్రామస్థాయి నుండి భయపడిన వాళ్ళు ఇప్పుడు ముఖ్య నాయకులం అని చెప్పుకునే వాళ్లు కూడా ఇప్పుడు మన ఎమ్మెల్యే చుట్టూ ఖద్దార్ చొక్కాలు వేసి ఫోటోలకు ఫోజులిస్తూ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి చుట్టూ తిరుగుతుంటే ప్రజలు ఆశ్చర్యానికి లోనవుతారు మళ్లీ ఇదేం కర్మ అని గుసగుసలాడుతున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉన్నప్పుడు కనిపించిన వాళ్ళు కాంగ్రెస్ పార్టీని ఇన్నాళ్లు పట్టించుకోని వాళ్ళు మళ్లీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రజలకు కనిపిస్తున్నారు టిఆర్ఎస్ ప్రభుత్వంలో పది ఏండ్లలో ఏ ఒక్క ప్రెస్ మీట్ కు రావాలన్నా కూడా భయపడేవారు దయచేసి ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మా యొక్క బాధలను తప్పుగా అర్థం చేసుకోకుండా కష్టపడ్డ కార్యకర్తల ఆవేదన దీన్ని పరిగణలోకి తీసుకోవాలి ఇలాంటి వారి గురించి ప్రజలు మాట్లాడుకుంటుంటే మళ్ళీ పార్లమెంటు స్థానిక సంస్థల ఎలక్షన్లలో పార్టీపై ప్రభావం చూపి తక్కువ సమయంలోనే పార్టీపై వ్యతిరేకత మొదలయ్యే అవకాశాలు ఉన్నాయి.గత 10 యేండ్లు ధర్మారెడ్డి తో కొట్లాడి అరాచకాలను అవినీతిని ప్రశ్నించి కేసులపాలైనా వారిని గుర్తించండి దయచేసి కష్టపడ్డ యువతను.కరుడుగట్టిన కాంగ్రెస్ వాదులను, కార్యకర్తలను గుర్తించి నామినేటెడ్ ఇతర పదవులు ఇస్తే యువత మళ్లీ కాంగ్రెస్ పార్టీని 30 ఏళ్లు పార్టీని కాపాడే బాధ్యత తీసుకునేలా పార్టీకి కష్టపడ్డ వారికి న్యాయం చేయండి.దయచేసి తప్పుగా భావించకండి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కొరకే తప్ప వ్యక్తిగత స్వార్థం కొరకు కాదు ఈ సందేశం టిఆర్ఎస్ బిజెపి నుండి వచ్చే నాయకులు కానీ కార్యకర్తలు కానీ చేర్చుకోకుండా కాంగ్రెస్‌లో కష్టపడ్డ వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ఆవేదన తెలంగాణ రాష్ట ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్థానిక మంత్రులు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ కొరకు కష్టపడ్డ ప్రతి ఒక్క కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తారని మాయొక్క నమ్మకాన్ని వమ్ము చేయకుండా చూస్తారని కృతజ్ఞతలు తెలియజేశారు.

## భారతదేశ తొలి మహిళా సంఘ సంస్కారిణి సావిత్రిబాయి పూలే: మంత్రి సీతక్క




**తెలంగాణ వీణ/ములుగు:** ఘనంగా సావిత్రి భాయి పూలే 193వ జయంతి వేడుకలు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఈ సందర్భంగా మాట్లాడుతూ సావిత్రి భాయి పులే జయంతి రోజున మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరుపుకునే విధంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారి దృష్టికి తోసుకుపోతనని సావిత్రి భాయి పులే భారతదేశ తొలి మహిళా సంఘ సంస్కారిణి సావిత్రి భాయి పులే గారు సమాజంలోని కులతత్వం, పురుషాధిక్యత ధోరణులు కలిగిన చాలామంది పండిత మేధావులందరికీ కూడా సావిత్రిబాయి కేవలం జ్యోతిరావు పూలే భార్యగా మాత్రమే తెలుసు. కానీ సావిత్రిబాయి ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు.., పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి.. స్త్రీల విముక్తి కోసం అహర్నిశలు శ్రమించిన నాయకి, గొప్ప రచయిత్రి. మంచి వక్త.. కులం, పితృస్వామ్యంపై కలం యుద్ధం నడిపిన కవయిత్రి.. యుక్తవయసులోనే తన సౌఖ్యాలను వదులుకొని శూద్రులకు, దళితులకు పాఠశాలలు నడిపిన గొప్ప మానవి. స్త్రీపురుషులు కులమతాలకతీతంగా విద్యనభ్యసించడం సహజమైన హక్కు ఉంటుందని, అందుకే అందరూ చదవాలి. అందరూ సమానంగా బతకాలి. అని అనునిత్యం తపించిన సామాజిక విప్లవ మాతృమూర్తి సావిత్రిబాయి. నాటి, నేటి సమాజంలో సావిత్రిబాయి ప్రాముఖ్యత చాలా గొప్పది వారి ఆశయాలను కొనసాగిస్తూ మనము ముందుకు పోవాలని మంత్రి సీతక్క అన్నారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి కుచన రవళి రెడ్డితోపాటు మహిళా కాంగ్రెస్ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన మండల మహిళా కాంగ్రెస్ కమిటీ ఎన్నిక

**తెలంగాణ వీణ/ములుగు:** పంచాయతీ రాజ్, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క ఆదేశాలమేరకు, ములుగు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పైడాకుల అశోక్, జిల్లా మహిళా అధ్యక్షురాలు రేగా కళ్యాణి గారి సూచనల మేరకు ఏటూరునాగారం మండల కాంగ్రెస్ కార్యాలయంలో మండల మహిళా కోర్డినేటర్ గికూరు భాగ్య ఆధ్వర్యంలో నిర్వహించగా ఇట్టి కార్యక్రమానికి మండల అధ్యక్షులు చిటమట రఘు, నియోజకవర్గ కోర్డినేటర్ ఇర్సవడ్ల వెంకన్న, పి.ఏ.సి.ఎస్ వైస్ చైర్మన్ చెన్నూరి బాలరాజు, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య గార్లు ముఖ్యఅతిథులుగా హాజరై మహిళా సమస్యల పై చర్చించి నూతన మహిళా కాంగ్రెస్ కమిటీలను ఎన్నుకోవడం జరిగింది. **ఏటూరునాగారం నూతన మండల మహిళా కమిటీ వివరాలు:** మండల మహిళా కోఆర్డినేటర్: గికూరు భాగ్య, మండల అధ్యక్షురాలు: కర్ల అరుణ, ఉపాధ్యక్షురాలు : షాపల్లి రమాదేవి, వర్కింగ్ ప్రెసిడెంట్: జరుపుల అమృత, ప్రధాన కార్యదర్శి:బంటు ఉదయ, కార్యదర్శి: ఎండి యాకుబి, సహాయ కార్యదర్శి: ఈసం ఇంద్ర, ప్రచార కార్యదర్శి: తెల్లం నాగమణి, అధికార ప్రతినిధి : పాయం భారతి, కోశాధికారి : రేగా నర్సక్క, అధ్యక్షురాలు: గుడ్ల శ్రీలత ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోర్డినేటర్ ఇర్సవడ్ల వెంకన్న, మండల అధ్యక్షులు చిటమట రఘు, పి.ఏ.సి.ఎస్ వైస్ చైర్మన్ చెన్నూరి బాలరాజు, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు కట్కూరి రాధికా, మండల మహిళా, గ్రామ మహిళాలు తదితరులు పాల్గొన్నారు.



## దుబాయ్‌లో ధోనీ న్యూఇయర్ సెలబ్రేషన్స్..



టీమ్ ఇండియా మాజీ కెప్టెన్, చెన్నై సూపర్ కింగ్స్ జట్టు సారథి మహేంద్ర సింగ్ ధోనీ కొత్త ఏడాది వేడుకల్లో సందడి చేశారు. ప్రస్తుతం దుబాయ్ వెకేషన్‌లో ఉన్న ధోనీ.. భార్య సాక్షి సింగ్ , కూతురు జీవాతో కలిసి కొత్త ఏడాదికి ఘనంగా స్వాగ తం పలికారు. అక్కడ జరిగిన న్యూఇయర్ పార్టీకి ఫ్యామిలీ, ఫ్రెండ్స్‌తో కలిసి హాజరైన ధోనీ తన విలువైన సమయాన్ని సరదాగా గడిపారు. ఫ్రెండ్స్‌తో కలిసి డిన్నర్ చేశారు. ఇందుకు సంబంధించిన వీడియోను సాక్షి సింగ్ ధోనీ ఇన్‌స్టాగ్రామ్ ద్వారా షేర్ చేశారు. ప్రస్తుతం ఆ వీడియో వైరల్ అవుతోంది. ఇది చూసిన నెటిజన్లు ధోనీకి కొత్త ఏడాది శుభాకాంక్షలు తెలుపుతూ కామెంట్స్ చేస్తున్నారు.మైదానంలో తన బ్యాటింగ్‌తో అందరినీ ఆకట్టుకున్న ధోనీ.. ప్రస్తుతం క్రికెట్‌కు దూరంగా ఉంటున్న విషయం తెలిసిందే. కేవలం ఐపీఎల్ సీజన్‌లో మాత్రమే ఆడుతున్నాడు. ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. ధోనీ నిత్యం సామాజిక మాధ్యమాల ద్వారా అభిమానులతో టచ్‌లో ఉంటున్నాడు.

## 153 పరుగులకు భారత్ ఆలౌట్..



దక్షిణాఫ్రికాతో జరుగుతున్న రెండో టెస్టులో తొలి ఇన్నింగ్స్ లో టీమిండియా 153 పరుగులకు ఆలౌటైంది. సఫారీ బౌలర్లు లైన్ అండ్ లెంగ్త్ బంతులో చేలరేగడంతో టీమిండియా వరుసగా వికెట్లు కోల్పోయింది. మొదట్లో రోహిత్ శర్మ(39), శుభ్ మన్ గిల్(36)లు కొద్దిసేపు వికెట్ల పతనాన్ని అడ్డుకుని స్కోరు బోర్డును ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. వీరిద్దరు ఔటన తర్వాత విరాట్ కోహ్లీ(46), కెఎల్ రాహుల్(08)లు జట్టు బాధ్యతను తీసుకున్నారు.వికెట్ పడకుండా జాగ్రత్తగా ఆడారు. కోహ్లీ దూకుడుగా బ్యాటింగ్ చేయగా.. రాహుల్ డిఫెన్స్ చేశాడు. ఈ క్రమంలో భారత్ నాలుగు వికెట్లు కోల్పోయి 153 పరుగులు చేసి కుదురుకుంటుండగా.. బంతి అందుకున్న లుంగీ ఎంగిడి భారత్ ను దెబ్బ కొట్టాడు. ఒకే ఓవర్లలో మూడు వికెట్లు పడగొట్టి షాకిచ్చాడు. ఆ తర్వాత రబాడ మిగతా వికెట్లు పడగొట్టాడు. అయితే.. ఒక పరుగు కూడా ఇవ్వకుండా చివరి ఆరు వికెట్లను పడగొట్టారు. దీంతో భారత్ కు 98 పరుగుల స్వల్ప ఆధిక్యం లభించింది.

## నాలుగు వికెట్లు కోల్పోయిన భారత్.. కోహ్లీ, రాహుల్ పైనే భారం..



దక్షిణాఫ్రికాతో జరుగుతున్న రెండో టెస్టులో తొలి ఇన్నింగ్స్ లో టీమిండియా బ్యాట్స్ మెన్లు తడబడుతున్నారు. సఫారీ బౌలర్లు లైన్ అండ్ లెంగ్త్ బంతులో చేలరేగుతున్నారు. దీంతో భారత్ నాలుగు కీలక వికెట్లు కోల్పోయింది. కెప్టెన్ రోహిత్ శర్మ(39), యశస్వి జైశ్వాల్(0), శుభ్ మన్ గిల్(36), శ్రేయస్ అయ్యర్(0)లు మరోసారి విఫలమయ్యారు. దీంతో భారత్ 23 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 110 పరుగులు చేసింది. ప్రస్తుతం క్రీజులో విరాట్ కోహ్లీ(20), కెఎల్ రాహుల్(0)లు ఉన్నారు. అంతకుముందు టీమిండియా బౌలర్లు విశ్వరూపం ప్రదర్శించారు. టాస్ గెలచి తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన సఫారీ బ్యాట్స్ మెన్లపై భారత పేసర్లు మహ్మద్ సిరాజ్, జస్ప్రీత్ బుమ్రాలు నిప్పులు చెరిగే బంతులతో విరుచుకుపడ్డారు. సిరాజ్ ఆరు వికెట్లు పడగొట్టి సఫారీల వెన్నువిరిచాడు. దీంతో దక్షిణాఫ్రికా జట్టు కేవలం 55 పరుగులకు కుప్పకూలింది.

## వార్నర్‌కు గార్డ్ ఆఫ్ హానర్..

తన సుదీర్ఘ కెరీర్‌లో ఆఖరి టెస్టు ఆడుతున్న డేవిడ్ వార్నర్ తొలి రోజే బ్యాటింగ్‌కు రావడంతో పాక్ ఆటగాళ్లు అతడికి గార్డ్ ఆఫ్ హానర్ ఇచ్చారు. స్వదేశంలో పాకిస్తాన్‌తో జరుగుతున్న మూడో టెస్టులో భాగంగా వార్నర్ భావోద్వేగంగా క్రీజులోకి వచ్చాడు. కాగా ఈ టెస్టులో తొలి రోజు ఆస్ట్రేలియాదే ఆధిక్యం. సిడ్నీలో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన పాకిస్తాన్.. 77.1 ఓవర్లలో 313 పరుగులకు ఆలౌట్ అయింది. ఆసీస్ సారథి పాట్ కమిన్స్ ఐదు వికెట్లతో చెలరేగగా పాక్ బ్యాటర్లు మహ్మద్ రిజ్వాన్ (88), అఘా సల్మాన్ (53), ఆమీర్ జమల్ (82) లు రాణించారు.

### వార్నర్.. వన్ లాస్ట్ టైమ్..

ఇదే తనకు చివరి టెస్టు అని ఇదివరకే డేవిడ్ వార్నర్ ప్రకటించగా పాక్ఆలౌట్ అవగానే వార్నర్.. ఖవాజాతో కలిసి క్రీజులోకి వస్తున్న క్రమంలో సిడ్నీ క్రికెట్ గ్రౌండ్ (ఎస్‌సీజీ)లో ఉన్న ప్రేక్షకులు, సహచర ఆటగాళ్లు అందరూ అతడికి స్టాండింగ్ ఓవియేషన్ ఇచ్చారు. వార్నర్ కూడా డగౌట్ నుంచి వస్తూనే తన మిత్రుడు, దివంగత



ఫిల్ హ్యూగ్స్‌ను తలుచుకుంటూ బౌండరీ లైన్ దగ్గరకు వచ్చాడు. బౌండరీ లైన్ వద్ద ఉస్మాన్ ఖవాజాను హగ్ చేసుకుని క్రీజు వైపు కదిలాడు. పిచ్ దగ్గరకు వచ్చే క్రమంలో పాక్ ఆటగాళ్లు కూడా ఇరువైపులా నిల్చుని వార్నర్‌కు గార్డ్ ఆఫ్ హానర్ ఇచ్చారు. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ గా మారింది. మ్యాచ్‌కు ముందు వార్నర్.. తన ముగ్గురు కూతుళ్లతో కలిసి సిడ్నీ స్టేడియం మొత్తం కలియతిరిగాడు.

## కెరీర్‌లో చివరి ఇన్నింగ్స్.. సఫారీ సారథిని హత్తుకున్న కోహ్లీ

దక్షిణాఫ్రికా మాజీ కెప్టెన్ డీన్ ఎల్గర్ కెరీర్‌లో చివరి ఇన్నింగ్స్ ఆడేశాడు. కేప్‌టౌన్ లో భారత్‌తో జరుగుతున్న రెండో టెస్టులో అతడు ఆఖరిసారి క్రీజులో అడుగుపెట్టాడు. అయితే.. రెండో ఇన్నింగ్స్‌లో ఎల్గర్ 12 పరుగులకే ఔటయ్యాడు. ముకేశ్ కుమార్ ఓవర్లో విరాట్ కోహ్లీకి క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. క్యాచ్ పట్టిన అనంతరం విరాట్.. ఎల్గర్‌ను 'టేక్ ఏ బో' గెశ్చర్‌తో అభినందించాడు.అతడి దగ్గరకు వెళ్లి హత్తుకున్నాడు. భారత్ జట్టు సభ్యులంతా సఫారీ సారథిని అభినందించారు. ఎల్గర్ డ్రెస్సింగ్ రూమ్‌కు వెళ్తూ స్టేడియంలోని అభిమా నులకు అభివాదం చేశాడు. ఫ్యాన్స్ అందరూ లేచి నిల్చొని చప్పట్లు కొడుతూ అతడికి వీడ్కోలు పలికారు.



## చెలరేగుతున్న భారత బౌలర్లు.. కుప్పకూలిన సఫారీ టాపార్డర్

దక్షిణాఫ్రికాతో జరుగుతున్న రెండో టెస్టు మ్యాచ్‌లో బారత బౌలర్లు చెలరేగుతున్నారు. టీమిండియా బౌలర్ల ధాటికి సఫారీ జట్టు టాపార్డర్ కుప్పకూలింది. బుధవారం కేప్ టౌన్ లో ప్రారంభమైన రెండో టెస్టులో టాస్ గెలిచి తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన దక్షిణాప్రికా బ్యాట్స్ మెన్లకు భారత పేసర్లు మహ్మద్ సిరాజ్, జస్ప్రీత్ బుమ్రాలు చుక్కలు చూపెడుతున్నారు. దీంతో 29 పరుగులకే సఫారి జట్టు నాలుగు కీలక వికెట్లు కోల్పోయింది.సిరాజ్ మూడు వికెట్లు పడగొట్టగా.. బుమ్రా ఒక వికెట్ తీశాడు. ప్రస్తుతం దక్షిణాఫ్రికా 13 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 29 పరుగులతో కొనసాగుతోంది. క్రీజులో కైల్ వెర్రెయిన్(04), డేవిడ్ బెడింగ్‌హామ్(10)లు ఉన్నారు. ఇటీవల జరిగిన తొలి టెస్టులో టీమిండియా ఘోరంగా ఓటమి పాలైన విషయం తెలిసిందే. ఈ మ్యాచ్ లో గెలిచి సిరీస్ సమం చేయాలని భారత్ పట్టుదలతో బరిలోకి దిగింది.



## నిప్పులు చెరుగుతున్న సిరాజ్.. ఏడో వికెట్ కోల్పోయిన సఫారీ జట్టు..



కేప్ టౌన్‌లో దక్షిణాఫ్రికాతో జరుగుతున్న రెండో టెస్టులో భారత బౌలర్లు నిప్పులు చెరుగుతున్నారు. దీంతో సఫారీ బ్యాట్స్ మెన్లు పెవిలియన్ క్యూ కట్టారు. బుధవారం కేప్ టౌన్ లో ప్రారంభమైన రెండో టెస్టులో టాస్ గెలిచి తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన దక్షిణాప్రికా బ్యాట్స్ మెన్లకు భారత పేసర్లు మహ్మద్ సిరాజ్, జస్ప్రీత్ బుమ్రాలు చుక్కలు చూపెడుతున్నారు. దీంతో 45 పరుగులకే సఫారి జట్టు ఏడు వికెట్లు కోల్పోయింది.సిరాజ్ 6 వికెట్లు పడగొట్టగా.. బుమ్రా ఒక వికెట్ తీశాడు. ప్రస్తుతం దక్షిణాఫ్రికా 19 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 46 పరుగులతో కొనసాగుతోంది. క్రీజులో కేశవ్ మహారాజ్(03), డేవిడ్ బెడింగ్‌హామ్(0)లు ఉన్నారు.

## బ్రిజ్ భూషణ్ గుండాలు మా అమ్మను బెదిరిస్తున్నారు : సాక్షి మాలిక్

భారత రెజ్లింగ్ సమాఖ్య రద్దుతో మొదలైన వివాదం ఇప్పట్లో సమసిపోయేలా లేదు. సాక్షి మాలిక్, భజ్‌రంగ్ పూనియా, వినేవ్ ఫోగట్‌కు వ్యతిరేకంగా ఉత్తరప్రదేశ్, హర్యానాకు చెందిన కొందరు జూనియర్ రెజ్లర్లు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసన ప్రదర్శనకు దిగారు. ఈ నేపథ్యంలో రెజ్లింగ్‌కు వీడ్కోలు పలికిన సాక్షి .. మాజీ అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్‌పై సంచలన వ్యాఖ్యలు చేసింది. భూషణ్‌కు చెందిన గుండాలు కొందరు మా అమ్మను బెదిరిస్తున్నారని ఆమె మీడియా సమావేశంలో తెలిపింది. 'గత రెండు మూడు రోజులుగా బ్రిజ్ భూషణ్ గుండాలు బెదిరింపులకు పాల్పడుతున్నారు. మా అమ్మకు ఫోన్ చేసి వేధిస్తున్నారు. అంతేకాదు చాలామంది మా మా కుటుంబంలో ఒకరిపై కేసు పెట్టాలని అంటున్నారు. మా కుటుంబానికి, తోటి రెజ్లర్లకు భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే' అని బుధవారం ఢిల్లీలో సాక్షి వెల్లడించింది.రెజ్లింగ్ సమాఖ్య కొత్త అధ్యక్షుడిగా బ్రిజ్ భూషణ్ సన్నిహితుడు సంజయ్ సింగ్ డిసెంబర్ 21న గెలుపొందాడు. అతడి విజయానికి నిరసనగా స్టార్ రెజ్లర్ సాక్షి మాలిక్ కుస్తీని వదిలేసింది. మీడియా సమావేశంలో తన షూస్‌ను వదిలేస్తూ కన్నీటి పర్యంతమైంది. ఒలింపిక్ విజేత భజ్‌రంగ్ పూనియా తన పద్మశ్రీ అవార్డును తిరిగిచ్చేశాడు. మరో రెజ్లర్ వినేశ్ ఫోగట్ కూడా కర్తవ్య పథ్‌లో తన అవార్డులను వదిలేసింది.





## 'వ్యూహం' సినిమా నిర్మాతకు చుక్కెదురు...

# సినిమా విడుదలపై కొనసాగుతున్న ప్రతిష్టంభన

**హైదరాబాద్ :** ప్రముఖ దర్శకుడు రాంగోపాల్ వర్మ దర్శకత్వంలో రూపొందిన 'వ్యూహం' సినిమా విడుదలపై నిర్మాత దాసరి కిరణ్ కుమార్‌కు తెలంగాణ హైకోర్టులో చుక్కెదురయ్యింది. డిసెంబర్ చివరి వారంలో సినిమా విడుదలపై సింగిల్ బెంచ్ కేసును జనవరి 11కు వాయిదా వేసింది.దీంతో తీర్పును సవాల్ చేస్తూ నిర్మాత హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై ఉన్నత న్యాయస్థానం బుధవారం విచారణ చేపట్టింది. సినిమా సకాలంలో విడుదల కాకపోవడం వల్ల కోట్లల్లో నష్టం వచ్చిందని నిర్మాత తరఫున న్యాయవాది కోర్టుకు విన్నవించారు. స్పందించిన హైకోర్టు సింగిల్ బెంచ్‌లోనే తేల్చుకోవాలని పిటిషనర్‌కు స్పష్టం చేయడంతో సినిమా విడుదలపై ప్రతిష్టంభన కొనసాగుతుంది.రాజకీయంగా తమను కించపరిచే విధంగా, తమ ప్రతిష్టతకు భంగం కలిగించే విధంగా 'వ్యూహం సినిమాను తీశారని ఆరోపిస్తూ ఈ సినిమాకు సెన్సార్ సర్టిఫికేట్ ఇవ్వవద్దని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సెన్సార్ బోర్డుకు లేఖ రాశారు. వాస్తవానికి నవంబర్ 10న సినిమా విడుదల కావాల్సి ఉండగా ఆయన ఫిర్యాదుతో సెన్సార్ సర్టిఫికేట్‌ను నిలిపివేశారు.అనంతరం సెన్సార్ సర్టిఫికేట్ రావడంతో డిసెంబర్ 29న సినిమా విడుదలకు నిర్ణయించారు. మరోసారి నారా లోకేష్ కోర్టును ఆశ్రయించడంతో కోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీచేసి తదుపరి కేసు విచారణను జనవరి 11వ తేదీకి వాయిదా వేయడంతో సినిమా రిలీజ్ వాయిదా పడింది.




## సైకో ఈజ్ బ్యాక్..

## 'సైంధవ్' ట్రైలర్ విడుదల



విక్టరీ వెంకటేష్ నటిస్తున్న యాక్షన్ థ్రిల్లర్ 'సైంధవ్' ట్రైలర్ విడుదలైంది. తండ్రీ, కూతురుల నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ మూవీ ట్రైలర్ ఆకట్టుకుంటోంది. అరుదైన వ్యాధితో బాధపడే తన కూతురును బ్రతికించుకునేందుకు ఎలాంటి సవాళ్లను ఎదుర్కొన్నాడు?.. చివరికి తన కూతురును ఎలా బ్రతికించుకున్నాడు? అనే కోణంలో వదిలన ట్రైలర్ సినిమాపై ఆసక్తిని పెంచింది. ఈ మూవీలో శ్రద్ధ శ్రీనాథ్ హీరోయిన్ గా నటిస్తోంది. సంక్రాంతి కానుకగా ఈ సినిమా జనవరి 13 థియేటర్లలో విడుదల కానుంది.




# అందుకే సినిమాలకు విరామం!

మలయాళ భామ సంయుక్తమీనన్‌ను టాలీవుడ్‌లో అదృష్ట నాయికగా అభివర్ణిస్తారు. 'భీమ్లానాయక్'తో తెలుగులో ఎంట్రీ ఇచ్చిన ఈ సొగసరి..అనంతరం బింబిసార, సార్, విరూపాక్ష చిత్రాలతో వరుస విజయాలను సొంతం చేసుకుంది. ఇటీవలే 'డెవిల్' చిత్రంతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. తాజాగా ఈ అమ్మడి పెళ్లికి సంబంధించిన వార్తలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి.మలయాళ భామ సంయుక్తమీనన్‌ను టాలీవుడ్‌లో అదృష్ట నాయికగా అభివర్ణిస్తారు. 'భీమ్లానాయక్'తో తెలుగులో ఎంట్రీ ఇచ్చిన ఈ సొగసరి..అనంతరం బింబిసార, సార్, విరూపాక్ష చిత్రాలతో వరుస విజయాలను సొంతం చేసుకుంది. ఇటీవలే 'డెవిల్' చిత్రంతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. తాజాగా ఈ అమ్మడి పెళ్లికి సంబంధించిన వార్తలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి.ఈ ఏడాదిలో పెళ్లిపీటలెక్కే ఆలోచనలో ఈ అమ్మడు ఉందని..అందుకే కొత్త సినిమాలను అంగీకరించడం లేదని వార్తలొస్తున్నాయి. అయితే సంయుక్తమీనన్ సన్నిహితులు మాత్రం అవన్నీ సోషల్‌మీడియాలో వస్తున్న పుకార్లు మాత్రమేనని, బిజీ షెడ్యూల్‌కు కాస్త విరామం ఇవ్వాలనే ఉద్దేశ్యంతో కొత్త ప్రాజెక్ట్‌లను అంగీకరించడం లేదని చెబుతున్నారు. ఈ పెళ్లి వార్తల్లో నిజమెంతో తెలియాలంటే ఈ భామ స్పందించాల్సిందేనని అభిమానులు కోరుకుంటున్నారు.

# ట్రెండింగ్‌గా మమ్ముట్టి భ్రమయుగం నయా లుక్

మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి నటిస్తోన్న తాజా చిత్రాల్లో ఒకటి భ్రమయుగం. రాహుల్ శశీంద్రన్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం హార్రర్ థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కుతోంది.బ్యానర్లపై తెరకెక్కిస్తున్న ఈ మూవీ నుంచి ఇప్పటికే లాంఛ్ చేసిన పోస్టర్‌లో డార్క్ షేడ్స్‌లో ఉన్న ఇల్లు కనిపిస్తుండగా.. దాని ముందు ఓ వ్యక్తి చేతిలో కాగడాను పట్టుకున్న లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో సిద్దార్థ్ భరతన్ కీలక పాత్రలో నటిస్తున్నాడని తెలిసిందే.తాజాగా సిద్దార్థ్ భరతన్ లుక్‌ను షేర్ చేశారు. రక్తపు మరకలతో ఉన్న సిద్దార్థ్ భరతన్ డార్క్ షేడ్స్‌లో ఓ గుమ్మంలో నుంచి కాగడా పట్టుకొని.. కొంచెం భయంగా నడుచుకుంటూ వస్తున్న స్టిల్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. భ్రమయుగం ఇప్పటికే షూటింగ్ ఆగస్టులో షురూ అయింది. భ్రమ యుగం షూటింగ్ అక్టోబర్ 18న పూర్తయింది. ఆగస్టు 17న షూటింగ్ షురూ చేసిన మమ్ముట్టి టీం కేవలం రెండు నెలల్లోనే చిత్రీకరణ పూర్తి చేసినట్టు ఇప్పటికే అప్‌డేట్ కూడా ఇచ్చేశాడు. ఈ చిత్రంలో అమల్డ లిజ్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండా.. అర్జున్ అశోకన్, జిసు సేన్ గుప్తా కీలక పాత్రల్లో నటిస్తున్నారు.భ్రమయుగం చిత్రాన్ని ఒట్టపాలెం, కోచి, అథిరపల్లి టి ప్రాంతాల్లో చిత్రీకరించినట్టు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. మమ్ముట్టి ఖాతాలో మరో మూడు మలయాళ సినిమాలు కూడా ఉన్నాయి. మమ్ముట్టి మరోవైపు గేమ్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న బజూకలో కీ రోల్ పోషిస్తున్నాడు. డీనో డెన్నిస్ కథనందిస్తూ డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రం షూటింగ్ దశలో ఉంది.బజూక చిత్రంలో గౌతమ్ వాసుదేవ్ మీనన్, టామ్ షైన్ ఛాకో, సుమిత్ నావల్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. హై బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ మూవీని థియేటర్ ఆఫ్ డ్రీమ్స్ అండ్ సరిగమ బ్యానర్లపై డోల్విన్ కురియాకోస్ జిన్ వీ అబ్రహాం, విక్రం మెహ్రా, సిద్దార్థ్ ఆనంద్ కుమార్ నిర్మిస్తుండగా.. మిథున్ ముకుందన్ సంగీతం అందిస్తున్నాడు.



## పెళ్లి తర్వాత ఫస్ట్ వెబ్ సిరీస్‌తో వస్తున్న మెగా కోడలు..

వరుణ్‌తేజ్‌తో పెళ్లి తర్వాత వెబ్ సిరీస్‌తో రీఎంట్రీ ఇస్తోంది మెగా కోడలు లావణ్య త్రిపాఠి. నవంబరులో మెగా ప్రిన్స్ వరుణ్‌తేజ్‌ను పెళ్లి చేసుకున్న ఈ భామ చాలా రోజుల గ్యాప్ తర్వాత తన తదుపరి ప్రాజెక్ట్ అనౌన్స్ చేసింది. లావణ్య త్రిపాఠి, బిగ్‌బాస్ ఫేమ్ అభిజీత్, అభిజ్ఞ ముఖ్య పాత్రల్లో తెరకెక్కుతున్న వెబ్ సిరీస్ 'మిస్ పర్ఫెక్ట్ . ఈ సిరీస్‌కు విశ్వక్ కే ఖండేరావ్ దర్శకత్వం వహిస్తుండగా.. ప్రముఖ ఓటీటీ దిగ్గజం డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో నేరుగా విడుదల కానుంది. ఇక ప్రస్తుతం షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా నుంచి మేకర్స్ ఫస్ట్ లుక్ విడుదల చేశారు. ఇక ఈ ఫస్ట్ లుక్ పోస్టర్‌లో లావణ్య త్రిపాఠి సూట్ కేస్ మీద కూర్చొని తీక్షణంగా చూస్తుండగా.. అభిజీత్ లాప్ ట్యాప్ చేతిలో పట్టుకొని చిరునవ్వులు చిందిస్తూ కనిపిస్తున్నాడు. అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌పై సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తోంది. ఈ మిస్ పర్ఫెక్ట్ సిరీస్ త్వరలోనే స్ట్రీమింగ్ అవ్వబోతున్నట్లు ప్రకటించారు.




## సినిమా ఆఫర్లు రావడం లేదంటూ

# ఎమోషనల్ అయిన మణిశర్మ...



ఒకప్పటి టాలీవుడ్ స్టార్ మ్యూజిక్ డైరెక్టర్, మెలోడీ బ్రహ్మ మణిశర్మ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. తన సంగీతంతో ఎందరో టాలీవుడ్ హీరోలను స్టార్లుగా చేశాడు. చిరంజీవి, బాలకృష్ణ, పవన్ కళ్యాణ్, మహేష్ బాబు వంటి స్టార్ హీరోలకు ఎన్నో బ్లాక్ బస్టర్స్ అందించాడు. అలాంటి ఆయన ఇప్పుడు తనకు ఆఫర్స్ రావడం లేదని బాధని వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ గా మారింది.రీసెంట్‌గా మణిశర్మ ఓ ఇంటర్వ్యూలో పాల్గొనగా.. ప్రస్తుతం ఏ విషయంలోనైనా మీరు హర్ట్ అవుతున్నారా? అని యాంకర్ అడుగుతాడు. దీనికి సమాధానమిచ్చిన ఇచ్చిన మణిశర్మ.. 'హర్ట్ అయ్యేందుకు కారణం ఏదైనా ఉందంటే.. మహేష్ బాబు, పవన్ కళ్యాణ్ లాంటి అగ్ర హీరోలు అందరు మ్యూజిక్ డైరెక్టర్స్ కి ఒక్కో ఛాన్స్ ఇవ్వొచ్చు. అలా అన్ని నాకే ఇవ్వమని నేను అడగటం లేదు. దేవిశ్రీ, థమన్ లాంటి వాళ్ళకి రెండు సినిమాలు ఇచ్చి.. నా లాంటి వాళ్ళకి ఒక సినిమా అయినా ఇస్తే బాగుంటుంది. అప్పుడు ఆడియన్స్ కి కూడా కొత్త మ్యూజిక్ విన్నట్లు ఉంటుంది అంటూ మణిశర్మ మనసులోని బాధని చెప్పుకోచ్చాడు. ప్రస్తుతం ఈ వీడియో వైరల్ అవుతుంది.

## 'టైసన్ నాయుడు'గా బెల్లంకొండ శ్రీనివాస్..




ఛత్రపతి వంటి భారీ డిజాస్టర్ తర్వాత బెల్లంకొండ సాయి శ్రీనివాస్ నటిస్తున్న తాజా చిత్రం టైసన్ నాయుడు. భీమ్లానాయక్ ఫేమ్ సాగర్ కే చంద్ర ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. 14 రీల్స్ బ్యానర్‌పై భారీ బడ్జెట్ తో రామ్ ఆచంట -గోపి ఆచంట ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ప్రస్తుతం శరవేగంగా ఈ సినిమా షూటింగ్ జరుపుకుంటుంది. అయితే నేడు బెల్లంకొండ శ్రీనివాస్ పుట్టినరోజు. ఈ సందర్భంగా టైసన్ నాయుడు నుంచి టైటిల్‌తో పాటు.. ఫస్ట్ లుక్, ఫస్టు గ్లింప్స్‌ను విడుదల చేశారు.ఈ గ్లింప్స్ చూస్తే.. డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అనే సీరియస్ పోలీస్ పాత్రలో బెల్లంకొండ కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. ఈ సినిమాలో యాక్షన్ సీన్స్ ఒక రేంజ్ లో ఉంటాయని గ్లింప్స్ చూస్తే అర్థమవుతోంది. మరోవైపు బెల్లంకొండ ముచ్చటగా మూడో సారి ఖాకీ చొక్కా తొడుక్కోబోతున్నాడు. గతంలో కవచం, రాక్షసుడు సినిమాలలో పోలీస్ రోల్స్ చేయగా.. కవచం కమర్షియల్ ఫేయిల్యూర్ గా మిగిలింది.. రాక్షసుడు హిట్టయింది. ఇక ఇప్పుడు మూడో సారి పోలీస్ కథతో వస్తున్నాడు.


రిపోర్టర్లు కావలెను

తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేల్దాం..

తెలుగు దినపత్రిక

69 TV తెలుగు

తెలుగు లో రాయగల సమర్థత ,
సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు

తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న
తెలంగాణ వీణ తెలుగు దినపత్రిక
మీకు సరైన వేదిక

అన్నీ జిల్లాలు , మండలాలు, నియోజకవర్గాల పరిధిలో
పని చేసేందుకు అవకాశం కలిపిస్తోంది.

వివరాల కొరకు సంప్రదించవల్సిన ఫోన్ నెంబర్ లు

email:
telanganaveenaofficial@gmail.com
Website:
https://telanganaveena.com/

91 90525 22626
91 98485 99616



Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written